వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 167 విశాఖపట్నం, 14 ఏప్రియల్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమణ

### హర్షం వ్యక్తం చేసిన జీవీఎల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకపై ముందుకు వెళ్లడం లేదని ఈరోజు కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ చేసిన ప్రకటనను బిజెపి ఎంపీ జీవీఎల్ స్వాగతించారు.

గత కొన్ని సంవత్సరాలుగా తమ అవిశ్రాంత కృషి మరియు శక్తివంచన లేని ప్రయత్నం వలన ఈరోజు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ, విశాఖ స్టీల్ ప్లాంట్ ను అన్ని విధాలా బలోపేతం చేయడంపై మరియు RINLకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించడం మీదనే ఉక్కు మంత్రిత్వ శాఖ దృష్టి సారించాలని ఆ దిశగా అవసరమైన అన్ని రకాల చర్యలను ఆలస్యంగా లేకుండా ముందుకు తీసుకువెళ్లాలని అనేకసార్లు ఎంపీ జీవీఎల్ ఉక్కు మంత్రిత్వ శాఖ తో చర్చలు జరిపి ఈ యొక్క స్థితిని సాధించారని చెప్పవచ్చు..

ఈ సందర్భంగా జీవీఎల్ తాను ఉక్కు శాఖ మంత్రితో పలుమార్లు చేసిన చర్చల వివరాలను ,పార్లమెంటులో ఆర్ఐఎన్ఎల్ పై లేవనెత్తిన ప్రశ్నలను, మరియు కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖకు రాసిన లేఖల వివరాలను మరోసారి మీడియాకు విడుదల చేశారు

విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ పై అనేక ఉద్యోగ సంఘాలు ,వివిధ పార్టీలు అనేక అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ ఇవాళ ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ చేసిన ప్రకటన జీవీఎల్ చేసిన ప్రయత్నాలకు అనుగుణంగా ఉందని చెప్పవచ్చు ..

ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జీవీఎల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై అనేక పార్టీలు మరియు ఉద్యోగ సంఘాలు చేసిన ప్రకటనల వల్ల ప్రజల్లో అనేకమైన అనుమానాలు ఉన్న నేపథ్యంలో ఉక్కు శాఖ సహాయ మంత్రి నేడు విశాఖపట్నంలో చేసిన ఈ ప్రకటన విశాఖ వాసులకు ముఖ్యంగా RINL ఉద్యోగులకు ఉపశమనాన్ని కలిగించిందని చెప్పవచ్చు.

## 2024 సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్ధం కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2024 లో జరుగు సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. గురువారం సాయంత్రం 2024 సాధారణ ఎన్నికల కు సంబంధించి చేయవలసిన ఏర్పాట్లపై విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు ఒక సంవత్సర కాలం ఉందని అన్నారు. అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికలు జరుగనున్నందున అందుకు అనుగుణంగా ఇప్పటినుండే ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కొత్త ఓటర్లు నమోదుకు సంబంధించి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని ఆయన తెలిపారు. క్లెయిమ్స్ , అభ్యంతరాలు , ఎన్నికల జాబితా , ఎపిక్ కార్డ్స్ ప్రింటింగ్ మరియు పంపిణీ , ఎన్నికల నిర్వహణ వ్యవస్థ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు ప్రతి అంశంలోనూ అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జరగబోవు సాధారణ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , ఎస్డీసీలు , ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మే 15 నుండి ఆక్వా స్పోర్ట్స్ ఈత కొలను ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వచ్చే నెల 15న బీచ్‌రోడ్డులో ఉన్న జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్ ఈతకొలను అందుబాట్లోకి వస్తుందని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి స్పష్టం చేశారు. కరోనా అనంతరం ఇన్నాళ్లు ఈత ప్రియులు, క్రీడాకారులకు దూరంగా ఉన్న ఈ కాంప్లెక్సును గురువారం ఆమె చీఫ్ ఇంజినీర్ రవికృష్ణం రాజు, కార్య నిర్వహణ ఇంజనీర్ సుధాకర్ తదితరులతో కలిసి సందర్శించారు. చాన్నాళ్లగా ఈతకొలను అందుబాట్లో లేకపోవడంతో నగర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ కోచింగ్ తీసుకుని క్రీడల్లో పాల్గొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. అంతేకాకుండా ఇక్కడ శిక్షణ పొందితే వివిధ స్విమ్మింగ్ పూల్స్ వద్ద కోచ్‌లుగా ఉద్యోగ అవకాశాలు కూడా పొందే అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడి యంత్ర పరికరాలు మరమ్మతులకు చేరాయి. దీంతో కొన్నాళ్లగా జరుగుతున్న పనుల్ని మేయర్ పర్యవేక్షించారు. యుద్ధప్రాతిపదికన పనులు ముగించి తక్షణమే ప్రజలకు అందుబాట్లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా మేయర్ ఆదేశించారు. అందుకోసం సిరామిక్ టైల్స్ కోసం రూ.19.20లక్షలతో అంచనా వేశారు. న్యూ ఇన్‌లెట్, ఔట్‌లెట్ పైపులతో పాటు మరిన్ని మరమ్మతుల కోసం రూ.9.60లక్షలు, పాతవి తీసేసి కొత్త వాటిని అమర్చేందుకు రూ.17.60లక్షలు, పెయింటింగ్‌తో పాటు ఫిల్టర్లు మార్చేందుకు మరో రూ.18.65లక్షలు (మొత్తం సుమారు రూ.65లక్షలతో) పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఎలాగైనా ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేసి మే 15వ తేదీ నాటికి ప్రజలకు బీచ్‌రోడ్డులో ఉన్న ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు (స్విమ్మింగ్ పూల్)ను అందుబాట్లోకి తీసుకురావాలని మేయర్ ఆదేశించారు.

## శనివారం వీహెచ్‌పీచే బీచ్‌లో శోభా యాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు అనగా గురువారం గురుద్వారా జంక్షన్ స్మార్ట్ ఇన్ అతిథి గృహం లో జరిగిన మీడియా సమావేశం. ఈ సందర్భంగా వీ హెచ్ పీ నగర సంఘ్ చాలక్ పీ వీ నారాయణ రావు, నగర అధ్యక్షులు శ్రీ విశ్వనాథ్, నగర ఉపాధ్యక్షులు అన్నే నారాయణ రావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యక్షులు టీ. వేంకటేశ్వర రావు మాట్లాడుతూ, విశాఖ నగరంలో ఏప్రిల్ 15 న శ్రీ హనుమత్ విజయోత్సవ బైక్ ర్యాలీ, శోభా యాత్ర - వేలాదిమంది తో ఎన్ ఏ డి నుంచి బీచ్ రోడ్ వరకూ బైక్ ర్యాలీ. అనంతం పార్క్ హోటల్ జంక్షన్ నుంచి కాళీ మాత ఆలయం వరకు శోభా యాత్ర. యాత్ర లో పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు పాల్గొని ఆదర్శ మూర్తి , హనుమ జీవితాన్ని ప్రజలకు తెలియజేయడమే బైక్ ర్యాలీ శోభాయాత్రల ఉద్దేశం .

ఈ నెల 15 వ తేదీ శనివారం సాయంత్రం విశాఖ నగరం కాషాయ ధ్వజాలతో కళకళలాడనుంది.

యువతకు ఆదర్శ దైవమైన జై హనుమాన్ నినాదాలతో హోరెత్తనుంది. హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ శ్రీ హనుమాన్ జీవితాన్ని మరింతగా జనంలోకి తీసుకువెళ్లి, వారిని జాగృతం చేసేందుకు భారీ బైక్ ర్యాలీ దానికి కొనసాగింపుగా బీచ్ లో శోభా యాత్ర లను జరుపుతోంది. ఎన్ ఏ డీ సమీపం లోని కరాసా పెట్రోల్ బంక్ వద్ద నుంచి ఈ బైక్ ర్యాలీ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమై ఊర్వశీ జంక్షన్, నంద గిరి నగర్, ద్వారకా నగర్, గురుద్వారా, సీతమ్మ ధార, ఇసుక తోట, ఎం.వీ.పీ. డబుల్ రోడ్, ఉషోదయ, కామత్ హోటల్ జంక్షన్ ల మీదుగా పార్క్ హోటల్ జంక్షన్ ను చేరుకుంటుంది. ఇందులో పాల్గొనే వారు అరగంట ముందే కరాసా పెట్రోల్ బంక్ వద్ద కు చేరుకోవాలి.

వీరికి హనుమాన్ జెండాలను అక్కడే అందజేస్తారు.

15 కిలోమీటర్లకు పైగా సాగే బైక్ ర్యాలీ కరాస జంక్షన్ నుంచి మొదలు అయ్యి పార్క్ హోటల్ జంక్షన్ కు సాయంత్రం ఐదు గంటలకు చేరుకుంటుంది. వెంటనే అక్కడనుంచి శోభాయాత్ర ప్రారంభం అవుతుంది. అక్కడి నుంచి కాళీమాత ఆలయం వరకూ శ్రీ రామ హనుమాన్ల నినాదాలతో, కాషాయ ధ్వజాలతో ఈ యాత్ర కొనసాగుతుంది.

యువతీ, యువకులు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. విద్యార్థులు, యువతీ యువకులు కు ఆదర్శ మూర్తి శ్రీ హనుమాన్. ఆయన జీవితాన్ని, పాటించి చూపిన నిబద్ధతతో కూడిన వినయ విధేయత లను, స్నేహ ధర్మం విలువను అందరూ తెలుసుకోవాలి.

పనిలో వేగానికి శ్రీ హనుమాన్ ఒక ఉదాహరణ. అపారమైన శక్తి, దేహ ధారుడ్యం వున్నప్పటికీ వాటిని కేవలం ఆశయ సాధన కు, సమాజ హితానికీ తప్ప స్వార్థనికి , విధ్వంసాలకు వినియోగంచ రాదని ప్రవచించిన మహాముని. శ్రీ రామ భక్త హనుమాన్ శోభా యాత్ర లో పాల్గొన డాన్ని ధర్మం కార్యం నిర్వహించే అవకాశం గా భావించి పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరుతున్నాం.

## ఉక్కు మంత్రి కులస్తేకి విశాఖలో ఘన స్వాగతం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ఉక్కు మరియు గ్రామీనాభివృద్ధి శాఖ సహాయమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే కి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన బీజేపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి,రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు,రైల్వే విశాఖ డిఆర్.ఎం అనూప్ కుమార్ సత్పతి, విమానాశ్రయం సలహాదారు కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు, జిల్లా ప్రదాన కార్యదర్శి పాలిమేర శ్రీను,దానేష్, ఉక్కునగరం మండల అధ్యక్షులు నాగేశ్వరరావు ,ఉక్కుకర్మాగార సిఎండి అతుల్ బట్ , తదితరులు స్వాగతం పలికారు.

రోడ్డు మార్గాన ఈస్ట్ పాయింట్ కాలనీలో ఉన్న క్లాసిక్ ఆఫీసర్స్ అతిథి గృహానికి బయలుదేరిన వెళ్ళారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికిప్పుడు స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలని భావించడం లేదన్నారు. నగరంలోని పోర్టు కళావాణి స్టేడియంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫగ్గన్‌సింగ్ కులస్తే మాట్లాడుతూ.. "ఇప్పటికిప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలని అనుకోవడం లేదు. దీనిపై ప్రస్తుతానికి ముందుకెళ్లడం లేదు. దానికంటే ముందు రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎస్ఎల్)ను బలోపేతం చేసే పనిలో ఉన్నాం. స్టీల్ ప్లాంట్‌లో కొన్ని కొత్త విభాగాలు ప్రారంభిస్తున్నాం. ముడిసరకు పెంపొందించే ప్రక్రియపై దృష్టి పెట్టాం. పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు ప్లాంట్ పనిచేసే ప్రక్రియ జరుగుతోంది. దీనిపై ఆర్ఐఎస్ఎల్ యాజమాన్యం, కార్మిక సంఘాలతో చర్చిస్తాం. ఆర్ఐఎస్ఎల్ అధికారులతో భేటీ అవుతున్నాం. తెలంగాణ ప్రభుత్వం బిడ్డింగ్‌లో పాల్గొనడం ఓ ఎత్తుగడ మాత్రమే" అని ఆయన వ్యాఖ్యానించారు.

Sugar Free
Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## మిషన్ వాత్సల్య పథకం వివరాలు : సద్వినియోగం చేసుకోండి

ఇప్పుడు ఈ పథకం గురించి చాలా విషయాలు వివరంగా చెప్పుకుందాం. అందులో

**1) పథకం యొక్క ఉద్దేశ్యం :** దేశంలోని అనాధాలు, అభాగ్యులు,నిరుపేదల పిల్లల యొక్క విద్య,వైద్యం పై దృష్టి పెట్టి అలాంటి వాళ్ళు ఎట్టి పరిస్థితుల్లో పేదరికం కారణంగా ఈ రెండింటికి దూరం కాకూడదు అనే భావం తో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్పాన్సర్షిప్ ఇచ్చి ఈ మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారు.

ఆర్థిక సాయం: నెలకు రూ.4,000

నిర్ణీత వయస్సు: 18 సంవత్సరాలు లోపల బాల,బాలికలు ఇద్దరికి

చివరి తేదీ: ఏప్రిల్ 15

ఇందులో కేంద్ర ప్రభుత్వం 60% అంటే రూ 2,400 ఆర్థిక సాయం అందచేస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం 40% అంటే రూ.1600 ఆర్థిక సాయం అందచేస్తుంది.

**2) కావాల్సిన అర్హతలు**

1) తల్లి తండ్రులను కోల్పోయిన పిల్లలు, 2) పాక్షిక అనాధలు (తల్లి లేక తండ్రి ని కోల్పోయిన వారు అయినా), 3)విడాకులు పొందిన తల్లిదండ్రుల పిల్లలు అయినా, 4) కుటుంభం వదిలిపెట్టిన పిల్లలు అయినా, 5) తల్లిదండ్రులు కి ప్రాణాంతక వ్యాధిన పడివున్నా, 6) తల్లిదండ్రులు శారీరకంగా అసమర్థులు అయినా (ఏదైనా వికలాంగతత్వం), 7) ఇంటి నుండి పారిపోయి వచ్చిన బాల యాచకులు, 8) HIV బారిన పడిన బాలలు, 9) కోవిడ్ కారణంగా తల్లిదండ్రులు ను కోల్పోయిన వారి పిల్లలు, 10) బాల కార్మికులు, 11) PM Care For Children Schemeలో లబ్ధి పొందుతున్న పిల్లలు అయినా

**3) కావాల్సిన డాకుమెంట్స్**

1) జనన ధ్రువీకరణ పత్రం,

2) పిల్లల ఆధార్ కార్డ్, 3) తల్లిదండ్రులు ఆధార్ కార్డ్ లేదా గార్డియన్ ఆధార్ కార్డ్, 4) తల్లి/తండ్రి మరణ దృవీకరణ పత్రం, 5) రేషన్ కార్డ్ లేదా రైస్ కార్డ్, 6) కుల ధ్రువీకరణ పత్రం, 7) ఆదాయ ధ్రువీకరణ పత్రం, 8) పాస్పోర్ట్ సైజ్ ఫోటో, 9) స్టడీ సర్టిఫికెట్, 10) పిల్లల యొక్క వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ వున్నా లేదా తల్లిదండ్రులు / సంరక్షకుని తో పాటు కలసి ఉన్న జాయింట్ అకౌంట్.

**4) వార్షిక ఆదాయం**

ఈ పథకం క్రింద లబ్ది పొందుటకు గ్రామాల్లో నివసించేవారి యొక్క వార్షిక కుటుంబ ఆదాయం 72 వేలు కంటే మించరాదు. పట్టణంలో నివసించే వారి యొక్క వార్షిక ఆదాయం 96 వేలు కంటే మించరాదు.

**5) అప్లికేషన్ ఎవరి దగ్గర ఇవ్వాలి**

ఈ పేజీ క్రింద ఇచ్చిన అప్లికేషన్ ని మరియు పైన తెలిపిన డాకుమెంట్స్ ని జతపరచి ఈ క్రింది వారికి సమర్పించాలి.

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ కి చెందిన వాళ్ళు సచివాలయంలో ని మహిళ సంరక్షణ కార్యదర్శి (మహిళా పోలీస్) లేదా అంగన్వాడీ టీచర్ కి అందచేయాలి.

తెలంగాణ: పై అప్లికేషన్ ని మరియు సరైన డాకుమెంట్స్ ని జతపరచి మీ దగ్గర్లోని అంగన్వాడీ టీచర్ దగ్గర సమర్పించాలి.

**6) వెరిఫికేషన్ ప్రాసెస్**

అప్లికేషన్ ని అంగన్వాడీ సిబ్బంది ద్వారా ICDS డిపార్ట్మెంట్ అయిన CDPO Office చేరుతాయి.అక్కడ మండల స్థాయి కమిటీ (MRO, MPDO,MEO,CDPO,ISDS సూపరవైజర్) మీటింగ్ లో దరఖాస్తులు ని నిశితంగా పరిశీలించి అర్హత కలిగిన వారికి కమిటీ సభ్యులు సంతకాలు చేసి జిల్లా మహిళ శిశు సంక్షేమ సాధికారత అధికారి యొక్క కార్యాలయానికి సమర్పిస్తారు.

## యూపీఎస్సీ నిర్వహించబోతున్న పోటీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 16 న జిల్లాలో యూపీఎస్సీ నిర్వహించబోతున్న పోటీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్షలకు సంబంధించి నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 16 వ తేదీ న ఆదివారం నాడు యూపీఎస్సీ కి సంబందించి నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ (1 ), మరియు కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ (1) -2023 పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షకు 6442 మంది అభ్యర్థులు జిల్లాలో హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు కోవిడ్ నిబంధనలు, యూపీఎస్సీ గైడ్ లైన్స్ తు.చా తప్పకుండా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్షలు పూర్తయ్యాక బండిల్స్ ను యూపీఎస్సీ కి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆదేశించారు. విద్యార్థులు వారి పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని , త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు కూడా పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ అనుమతి వుండదని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు . ఈ పరీక్షకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూపీఎస్సీ అధికారులు, జీవిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్ వివిధ కాలేజీ ల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదల విద్యను ప్రోత్సహించటమే అంబేడ్కర్ కు మనమిచ్చే అసలైన నివాళి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పేద, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యను నిస్వార్థంగా ప్రోత్సహించడమే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు మనమిచ్చే అసలైన నివాళిని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం జరగనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం మరియు పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చినవాల్తేరు జీవీఎంసీ వాల్తేర్-2 ప్రాథమిక పాఠశాలలో గురువారం పిల్లలకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని పేద, బడుగు, బలహీన వర్గాల సేవకు అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల పిల్లలకు మేయర్ చేతుల మీద నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫారం, పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబును మేయర్ అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డా. గోండు సీతారాం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అన్ని వర్గాల వారికి సముచ్చిత స్థానం కల్పించారని తెలిపారు.

ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టా రమేష్ బాబు మాట్లాడుతూ అంబేడ్కర్ అశయాలకు అనుగుణంగా, సమాజ సేవ కోసం పట్టా ఫౌండేషన్ను స్థాపించామని అందుకోసమే నిరంతరం పనిచేస్తున్నామన్నారు. తమకు, తమ ఫౌండేషన్కు సహకరిస్తున్న వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అల్లంపల్లి రాజుబాబు, జీవీఎంసీ పాఠశాల రైల్వే న్యూ కాలనీ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రీ సర్వే ప్రక్రియ పనులను వేగవంతం చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో సమగ్ర భూ సర్వే ప్రక్రియ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ జి.సాయిప్రసాదు విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాష్ట్రంలో జరుగుతున్న రీసర్వే పనుల ప్రగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. మొదటి దశలో రీసర్వే పూర్తిచేసిన గ్రామాలలో వెబ్ ల్యాండ్ ప్రగతి, పాస్ పుస్తకాల ప్రింటింగ్, సరిహద్దు రాళ్ల పాతడం తదితర అంశాలపై కలెక్టర్లతో సీసీఎల్ఏ సమీక్షించారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో మొదటి దశ రీ సర్వే పనులు పూర్తి చేసిన గ్రామాలలో హద్దురాళ్ళు పాతడం, ఖాతాలకు ఫోటో మ్యాపింగ్ తదితర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయడానికి కృషిచేస్తున్నామన్నారు. రీ సర్వే పూర్తయిన మండలాలకు ఇప్పటికే రోవర్లను పంపడం జరిగిందని, వాటి ద్వారా హద్దురాళ్ళు పాతే ప్రక్రియను ఆయా తహసీల్దార్లు, సర్వే శాఖ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు రీ సర్వేకు సంబంధించి మిగిలిన పనులను కూడా లక్ష్యం మేరకు నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తిచేయడానికి కృషిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, సర్వే శాఖ ఏడీ బి.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐడియల్ కళాశాలలో స్వర్ణోత్సవ వేడుకలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఈ నెల ఎనిమిదో తేదీన నిర్వహించిన కాకినాడ ఐడియల్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విజయోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ ఇంద్ర పాలెం ఐడియల్ కాలేజీలో గురువారం ఆత్మీయ వేడుక నిర్వహించారు. విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పూర్వ విద్యార్థికి కళాశాలల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ పి చిరంజీవిని కుమారి ధన్యవాదాలు తెలిపారు. దేశ విదేశాల నుంచి ఈ కార్యక్రమానికి సుమారు 1500 మంది పైగా హాజరై విజయవంతం చేశారన్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని కళాశాల మీద ఉన్న అభిమానం చాటుకున్నారు అన్నారు. దేశంలో స్థిరపడ్డ న్యాయవ్యవస్థకు సంబంధించిన జడ్జీలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, పోలీస్ ఉన్నత అధికారులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆడి పాడారు అన్నారు. రెండు నెలలుగా శ్రమించి ఈ పండుగను ఎంతో అందంగా తీర్చిదిద్దిన కమిటీ మెంబర్లకు 'అమ్మ' అయినటువంటి చిరంజీవిని కుమారి చేతుల మీదుగా పూర్వ విద్యార్థులు మెమెంటోలు అందుకున్నారు. మెమెంటో అందుకున్న పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేవు... ఈ వార్త రాస్తున్న . నేను పూర్వ విద్యార్థినే.. 1985 నుంచి 1991 వరకు ఇంటర్మీడియట్, డిగ్రీ కూడా ఇక్కడే పూర్తి చేశాను. నా... మరో అదృష్టం ఏంటంటే అమ్మ దయవల్ల ఐడియల్ కాలేజీ బోర్డ్ ఆఫ్ స్టడీ మెంబర్గా కూడా పని చేశాను.. ఈ కళాశాల నుంచి బయటికి వెళ్లిన ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒక రంగంలో నాయకత్వ లక్షణాలు కనిపిస్తాయి .. అలానే నేను మీడియా రంగంలో వచ్చి కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేస్తున్నాను. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మా కళాశాలలో సీనియర్.. కాకినాడలో ఎంతో మంది ప్రముఖులు ఈ కళాశాలలో చదవడం గర్వకారణం. అసలు విషయం ఏంటంటే ..రెండు నెలల కాలం నుంచి ఐడియల్ కాలేజీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు సిద్ధమవుతుంటే... కనిపించిన తల్లిదండ్రులతో పాటు చదువుకున్న కళాశాల పేరును కూడా పైకి తేవాల్సిన బాధ్యత కూడా ఉంది.. అమ్మ తర్వాత అమ్మయినా కళాశాల ఉత్సవాలను విజయవంతం చేసేందుకు నా వంతు ప్రయత్నాన్ని నేను ప్రారంభించాను.. అందుకు నా సోదరులు అయినటువంటి జర్నలిస్టులు సహకరించిన తీరు మరువలేనిది.. కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఇంత ఘనంగా జరిగాయి అంటే అందుకు జర్నలిస్టుల ప్రోత్సాహమే.. మొదలుపెట్టి నుంచి ఇప్పటివరకు ప్రతి కార్యక్రమాన్ని, ప్రతి పేపరు, ప్రతి ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు మంచి కవరేజ్ ఇచ్చి కళాశాల పేరును దేశ, విదేశాల్లో చాటారు అది మీ ఘనత.. ఇప్పుడు ప్రతి కళాశాల పూర్వ విద్యార్థి కూడా చేస్తే ఐడియల్ కళాశాల ఉత్సవాల చెయ్యాలని అందరి మనసులో నాటుకుంది. మీ కలం ద్వారా ఇంతటి పేరు తీసుకొచ్చిన ప్రతి జర్నలిస్టుకు పేరుపేరునా నా తరపున కళాశాల తరపున ధన్యవాదాలు.

# నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ కుమార్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా నూతన ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ విధుల్లో చేరారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన పూర్వపు ఎస్పి ఎం రవీంద్రనాథ్ బాబు నుంచి బాధ్యతలు స్వీకరించారు. 2016 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన సతీష్ కుమార్ తమిళనాడుకు ఈరోడ్ జిల్లా, kavundhapadi కి చెందిన వాడు. బీటెక్ (బయోటెక్నాలజీ) అభ్యసించిన సతీష్ కుమార్ కు భార్య ధరణ్య, కుమారుడు దేవరుద్రన్ ఉన్నారు. 2002లో తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్ష రాసి.. ఖజానా శాఖలో ఉద్యోగం పొందారు. 2015 వరకు ఖజానా శాఖలో ఉద్యోగం చేస్తూ సెలవు పెట్టి సివిల్స్ కు సిద్ధమయ్యారు. 2016 సివిల్ సర్వీసులో ఐపీఎస్ కు ఎంపికయ్యారు. గ్రేహౌండ్ అసాల్ట్ కమిషనర్, చింతపల్లి ఏఎస్పీ, నర్సీపట్నం ఓఎస్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా పని చేస్తూ కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీపై వచ్చారు. శాంతి భద్రతలకు తొలి ప్రాధాన్యతని ఆయన మీడియాకు ఇవాళ చెప్పారు. చిన్నా పెద్ద,, పేద గొప్ప తేడా లేకుండా న్యాయం చేయడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ఈ ఏడాది ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గంజాయి రవాణా విషయంలో పూర్వపు ఎస్పి తీసుకున్న చర్యలను పరిగణలోకి తీసుకొని తాను కూడా కఠిన చర్యలు చెప్పడతానని వివరించారు. 82 కాకినాడ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయనను జిల్లా పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఆయనను కాకినాడ మీడియా ప్రతినిధులు కలిసి స్వాగతం పలికారు.

# గిరిజనేతరులను గిరిజన జాబితాలో చేర్చడానికి వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** శనివారం అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రులతో సమావేశంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ పాచి పెంట శాంత కుమారి మాట్లాడుతూ గత నెల అసెంబ్లీలో వైసిపి పార్టీ గిరిజనులకు అన్యాయం చేస్తూ బోయ .బెంతు. ఒరియా. బీసీ (ఏ) గిరిజనేతరులను గిరిజన జాబితాలో చేర్చడానికి అసెంబ్లీ తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ నుండి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము గిరిజనులకు న్యాయం కోసం భారత దేశ గౌరవ రాష్ట్రపతికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి గౌరవ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారికి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినని పురస్కరించుకుని 14వ తేదీ ఉదయం ఉదయం 10:00 నుండి డుంబ్రిగూడ మండలము అరుకు సంత బయలు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది కావున ప్రతి గిరిజన బిడ్డలు అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోస్య.ప్రేమ్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రపోతురాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. చిన్న స్వామి జంపరంగి వెంకట బాబు తేడాబారికి భీమారావు పాల్గొన్నారు.

# సముద్రంలో కాలుష్య విపత్తు స్పందనపై మాక్ డ్రిల్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** భారతీయ తీరప్రాంత రక్షణ దళం తూర్పు రీజియన్ ఆధ్వర్యంలో కాకినాడ సముద్ర తీరంలో జరుగుతున్న రీజనల్ పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్సర్‌సైజ్ (ఆర్‌పీరెక్స్-2023) రెండో రోజు కార్యక్రమం విజయవంతమైంది. తొలిరోజు బుధవారం ఇండియన్ కోస్టుగార్డ్ ఆధ్వర్యంలో సముద్రంలో కాలుష్య విపత్తు స్పందనపై మాక్ డ్రిల్ జరిగింది. ఒకవేళ ప్రమాదం కారణంగా ఆయిల్ ట్యాంకర్ నుంచి చమురు సముద్రంలోకి ఒలికిపోతే దాన్ని ప్రత్యేక సాంకేతికతతో ఒడిసిపట్టే విధానాన్ని ప్రదర్శించారు. రెండో రోజు గురువారం ఒడ్డుకు కొట్టుకొచ్చిన దాదాపు 100 టన్నుల చమురు తెట్టును శుభ్రం చేసే ప్రక్రియను ఎన్‌టీఆర్ బీచ్ వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇండియన్ కోస్టుగార్డ్ కాకినాడ స్టేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమాండెంట్ టీఆర్‌కే రావు మాట్లాడుతూ చమురు తెట్టును సముద్రపు జలాల నుంచి తొలగించి.. జలాలు కలుషితం కాకుండా చేయడంలో కోస్టుగార్డ్ యూనిట్లు, చమురు సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇతర భాగస్వామ్య సంస్థల శక్తిసామర్థ్యాలను పరీక్షించేందుకు ఈ ఎక్సర్‌సైజ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చెన్నై నుంచి కోస్టుగార్డ్ పొల్యూషన్ రెస్పాన్స్ టీమ్ వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగస్వాములైన రెవెన్యూ, కాలుష్య నియంత్రణ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో పాటు ఓఎన్‌జీసీ, వేదాంత, కేఎస్‌పీఎల్, రిలయన్స్ సంస్థలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కమాండెంట్ టీఆర్‌కే రావు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీసీబీ అధికారులు ఎస్‌కే షు భాన్, వి.చలం, 150 మంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

## నేడు అంబేద్కర్ జయంతి.

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని శుక్ర వారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి (పూ.అ.భా) పి.శశిధర్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఐటిడిఎ గిరి మిత్ర సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు జయంతి వేడుకలు ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా ఆసుపత్రి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొంటారని ఆయన వివరించారు.

పంచాంగం

శుక్రవారం 14-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : బ. నవమి రా. 09.55
నక్షత్రం : ఉత్తరాషాఢ ఉ. 08.13
వర్జ్యం : ఉ. 11.56 ల 01.20


సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

# ఈబీసి అవగాహన సదస్సు



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం తొస్సి పూడి గ్రామంలో గురువారం రెండో విడత ఈబీసీ నేస్తం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.సదరు కార్యక్రమమునకు సచివాలయ కన్వీనర్స్ అయిన తేతలి జగ్గిరెడ్డి , విస్సాకోటి సుబ్బారావు, ద్వారంపూడి సుజాత గ్రామ పెద్దలు అయిన ద్వారంపూడి వెంకట సత్యనారాయణ రెడ్డి, ఈబీసీ నేస్తం లబ్ధిదారులు, వాలంటీర్స్, వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రియల్‌మి నార్జో ఎన్55 ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో అత్యంత నమ్మకమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మి నార్జో ఎన్ సిరీస్ లో తన మొట్టమొదటి ఆఫర్ ను ఆవిష్కరించింది, రియల్‌మి నార్జో ఎన్55 అమెజాన్ ప్రత్యేక స్మార్ట్ ఫోన్ ఇది ఫ్లాగ్షిప్-లెవల్ సెన్సార్తో 64 మెగాపిక్సెల్ కెమెరా మరియు 33 వాట్ ఛార్జింగ్ ను అందిస్తుంది. ఇది మూడు ముఖ్యమైన లక్షణాలను అందించే మినీ క్యాప్సూల్ కూడా కలిగి ఉంది: ఛార్జ్ నోటిఫికేషన్, డేటా యూసేజ్ నోటిఫికేషన్ మరియు స్టెప్ నోటిఫికేషన్.

నార్జో ఎన్ సిరీస్ స్టైల్ & యుటిలిటీ యొక్క కలయిక, దాని పుష్కలమైన అత్యాధునిక ఫీచర్లు, స్టైలిష్ డిజైన్ మరియు శక్తివంతమైన పనితీరుకు ధన్యవాదాలు. 'N' అనేది విభిన్నమైన, ప్రత్యేకమైన మరియు అనంతమైన అవకాశాలను సూచిస్తుంది. అమెజాన్ తో నిరంతర షాపింగ్ అనుభవాన్ని నిర్ధారించడానికి, నెక్స్ట్-జెన్ పరికరాలను జెన్-జెడ్ కు తీసుకురావడానికి రియల్‌మి నార్జో కట్టుబడి ఉంది.

33 వాట్ ఛార్జింగ్, 64 మెగాపిక్సెల్ ఏఐ కెమెరాతో రియల్‌మి నార్జో ఎన్ 55 సెగ్మెంట్ యొక్క మొదటి స్మార్ట్ఫోన్, ఇది జెన్-జెడ్ వినియోగదారులకు నమ్మదగిన అనుభవాన్ని అందిస్తుంది. 12 జీబీ వరకు డైనమిక్ ర్యామ్, మీడియాటెక్ హీలియో జీ88 చిప్సెట్, 90 హెర్ట్జ్ ఎఫ్హెచ్డీ డిస్ప్లేతో 4జీబీ+64జీబీ, 6జీబీ+128జీబీ స్టోరేజ్ ను ఇందులో అందించారు. ఛార్జింగ్, కెమెరా, స్టోరేజ్, డిజైన్ అనే నాలుగు కీలక విభాగాల్లో శక్తివంతమైన అప్గ్రేడెడ్ ఫీచర్లు, సాంకేతిక పురోగతితో రియల్‌మి నార్జో ఎన్55 మార్కెట్లో ఆధిపత్యం చెలాయించనుంది. ఈ ఫోన్ లో ప్రత్యేకమైన మినీ క్యాప్సూల్ ఫీచర్ కూడా ఉంది.

# ఆసుపత్రి సిబ్బందిని సత్కరించిన కొట్నీ వీధి ప్రజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 84 వార్డ్ కోట్ని వీధిలో నూతనంగా ప్రారంభమైన అర్బన్ హెల్త్ సెంటర్ కు గురువారం నూతనంగా నియమితులైన డాక్టర్లు శ్రీరామ్ గౌతమ్ ను మిగతా సిబ్బందిని 84ఇంచార్జ్, వైఎస్సార్సీపీ పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ , వీధి పెద్దలు, ఆసుపత్రి సిబ్బందిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ. ఎప్పటినుంచో ఈప్రాంతంలో పేద ప్రజల కొరకు ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని కల కన్నారని. ఆ కలలను నెరవేర్చిన రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అప్పికొండ రవిశంకర్, మొగలపల్లి రవితేజ, సేనాపతి సాయి, కారుకుండి కన్నబాబు, పిండింటి కృష్ణ, కసిరెడ్డి నాగేష్, పలకానాయుడు, కోరుకొండ వాసు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 14-04-2023

## కాళిదాసు

మండు వేసవిలో ఒకరోజు మహాకవి కాళిదాసు పరదేశానికి బయల్దేరాడు. మిట్టమధ్యాహ్న సమయానికి ఒక గ్రామానికి చేరుకున్నాడు. బాగా దాహం వేయడంతో ఓ గుడిసె దగ్గరికి నీళ్ల కోసం వెళ్తాడు.

ఓ బాలిక నీటి కుండతో గుడిసెలోకి వెళ్తుంటుంది. ఆమెను చూసి బాలికా! నాకు దాహంగా ఉంది. నీళ్లు ఇవ్వమని అడిగాడు కాళిదాసు. అప్పుడా బాలిక,'మీరెవరో నాకు తెలియదు నీళ్లు ఎలా ఇచ్చేదను'అని బదులిచ్చింది.

కాళిదాసు 'నేను ఎవరో తెలియకపోవడం ఏంటి? పెద్ద పండితుడను ఎవరిని అడిగినా చెబుతారు'అని అన్నాడు. అహంకార పూరితమైన ఆ మాటలు విని బాలిక నవ్వి,మీరు అసత్యమాడుతున్నారు. ప్రపంచంలో ఇద్దరే బలవంతులు ఉన్నారు. వారెవరో చెబితే నీళ్లు ఇస్తాను' అంటుంది.

అప్పుడు కాళిదాసు కాసేపు ఆలోచించి. 'నాకు తెలియదు గొంతు ఎండిపోతోంది ముందు నీళ్లు ఇవ్వమ'ని బతిమాలుకుంటాడు. అయినా ఆ బాలిక కనికరించదు. ఇద్దరు బలవంతులు ఎవరో కాదు ఆకలి, దాహం.

ఇప్పుడు చెప్పండి మీరు ఎవరు? అని అడుగుతుంది బాలిక. 'నేను బాటసారి'ని అన్నాడు కాళిదాసు. మళ్లీ అసత్యమాడుతున్నారు. బాటసారి అంటే ఒకచోటి నుంచి మరోచోటికి బడలిక లేకుండా వెళ్లాలి.

మీరేమో అలిసిపోయారు కదా, ఈ లోకంలో అలా అలసిపోకుండా సంచరించే బాటసారులు ఇద్దరే ఉన్నారు. వారే సూర్యచంద్రులు! అని చెప్పి గుడిసెలోకి వెళ్లింది బాలిక.

దాహానికి తట్టుకోలేక ఆ గుడిసె ముందే నిలబడి, 'మాతా నీళ్లు ఇవ్వండి దాహంతో చనిపోయేలా ఉన్నాను' అని ప్రాధేయపడ్డాడు కాళిదాసు. లోపలి నుంచి ఓ ముసలావిడ బయటకు వచ్చి 'మీరెవరో సెలవివ్వండి నీళ్లిస్తాను' అంది. కాళిదాసు దీనంగా 'నేను అతిథిని!' అని బదులిచ్చాడు.

మీరు అసత్యం చెబుతున్నారు. ఈ సృష్టిలో ఇద్దరే అతిథులు. ఒకటి ధనం, రెండోది యవ్వనం. ఈ రెండూ ఎప్పుడు వెళ్లిపోతాయో ఎవరికీ తెలియదు అంటుంది. కాళిదాసు 'నేను సహనశీలిని నీళ్లు ఇవ్వండ'ని వేడుకుంటాడు. కానీ ఆమె మీరు మళ్లీ అసత్యమే చెబుతున్నారు. ఈ ప్రపంచంలో ఇద్దరే సహనశీలురు ఉన్నారు. ఒకటి భూమి, రెండోది వృక్షం. ఇప్పుడు నిజం చెప్పు నీవెవరు? అని అడిగింది.

ఓపిక నశించిన కాళిదాసు, 'నేను మూర్ఖుడను ఇప్పుడైనా నీళ్లివ్వండ'ని అడిగాడు. ఆ అవ్వ నవ్వుతూ, ఇదీ అసత్యమే. ఈ రాజ్యంలో ఇద్దరే మూర్ఖులున్నారు. ఒకరు ఈ రాజ్యాన్ని పాలించే రాజు, అర్హత లేకున్నా ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నాడు. రెండోవాడు ఆ రాజు మెప్పు కోసం అసత్య వాక్యాలు చెప్పే పండితుడు అని అంటుంది.

ఆ జవాబుతో కాళిదాసుకు కనువిప్పు కలుగుతుంది. ఆ అవ్వ కాళ్ల మీద పడి క్షమాపణలు కోరుతాడు. ఆ అవ్వ సరస్వతీదేవిగా సాక్షాత్కరించింది. 'కాళిదాసా! విద్యతో వినయం వృద్ధి చెందాలి కానీ, అహంకారం కాదు నాయనా! కీర్తిప్రతిష్ఠల మాయలో పడిపోయిన నీ బుద్ధిని మరల్చడానికే ఈ పరీక్ష' అని జలమును అనుగ్రహిస్తుంది.

విద్య, అధికారం, ధన బలముతో మనిషికి అహంకారం పెరగకుండా చూసుకోవాలి.

## గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనలో నూతన విప్లవం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పాడేరు శాసన సభ్యురాలు కొట్టి గుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని చౌడుపల్లి గ్రామ సచివాలయం-1, చౌడపల్లి గ్రామ సచివాలయం-2 లను స్థానిక సర్పంచ్ లలిత, ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాజులమ్మ, అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లీ సుధాకర్ లతో కలిసి బుధవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పరిపాలనంత ఒకే వ్యవస్థ కిందకు తీసుకురావడంలో భాగంగా ఈ గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ స్వరాజ్యం, ప్రజల వద్దకే పాలన దిశగా ఎప్పుడైతే ప్రభుత్వ పెద్దలు ఆలోచన చేస్తారో అనాడే ప్రజలకు నేరుగా ప్రభుత్వ ఫలాలు అందుతాయని చేసిన సూచన మేరకు ఈ రోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేశారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి గ్రామ సచివాలయ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఏర్పాటు చేసి కొత్త శకానికి నాంది పలికారని తెలిపారు. ప్రతి 2000 మంది ప్రజలకు ఒక గ్రామ సచివాలయం, ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు అక్కడ కల్పించి ప్రజలకు మేలైన పాలన అందిస్తున్నటువంటి ప్రభుత్వం తమదని చెప్పారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల అవసరాలు, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. భవిష్యత్తులో ఇంతకు మించినటువంటి ఉత్తమ పాలనను అందించేందుకు వైకాపా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. మనమంతా జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి, పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, స్థల దాతలు. ఉగ్రంగి కళ్యాణి. సాగిన వీరన్న పడాల్, మాజీ సర్పంచ్ రఘునాథ్, ఎంపిటిసి లోవరాజు, నూకరాజు, గంగన్న పడాల్, కరుణ నిధి, గంగన్న దొర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులు, బెంతు ఒరియలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని వైకాపా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** బోయ వాల్మీకులు, బెంతు ఒరియలను గిరిజన జాబితాలో చేర్చేందుకు శాసనసభలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలంటూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని గిరిజనులు నిలదీశారు. అల్లూరి జిల్లా, చింతపల్లి మండలం, చౌడుపల్లి పంచాయతీ వాముగెడ్డ లో సచివాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమెను గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం గిరిజనులు నిలదీశారు ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో ఎలా చేరుస్తున్నారని ప్రశ్నించారు. అంతే కాకుండా రాయలసీమలో బిసి (ఏ) జాబితాలో ఉన్న బోయ వాల్మీకులను, ఒరిస్సా నుండి వలస వచ్చి శ్రీకాకుళం సముద్ర పరివాహక ప్రాంతంలో ఏ జాతుల జాబితాలలో బోయవాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చుటకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ నియమిస్తూ జీవో నెంబర్ 52 జారీ చేసిందని, విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలు, రాజకీయ పదవులు కోల్పోతారన్నారు. రాజకీయ అధికారంతో పెత్తనం పెరిగి గిరిజనులు తమ ప్రాంతంలో నిరాశ్రయులుగా తయారయ్యే ప్రమాదం ఉందని, కావున ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 52 రద్దుచేసి విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్యామల్ ఆనంద్ కుమార్ ఏకసభ్య కమిషన్ ను ఉపసంహరించుకోవాలన్నారు. ఆదివాసి ఎమ్మెల్యేలు ఏడుగురు, ఒక ఎంపీ ఉండి కూడా జగన్మోహన్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎందుకు ప్రశ్నించలేదని, మీరు ఆదివాసి ఓట్లతో గెలిచారా లేక బోయ వాల్మీకులు బెంతు ఒరియల ఓట్లతో గెలిచారా అని, చట్టసభల్లో గిరిజన హక్కులు, చట్టాలు పై మాట్లాడతారని గెలిపించుకుంటే ఈ విధంగా చేయడం తగునా అని భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. పదవులకు రాజీనామా చేసి ఉద్యమాలకు రావాలని లేనిపక్షంలో అడుగడుగున అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు. సింహాచలం , దేవుడు బాబు రాంబాబు. జి మంగు, డి.వెంగలయ్య, లక్ష్మయ్య డి. సత్యనారాయణ అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా డైట్ విద్యార్థుల వీడ్కోలు పార్టీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డైట్ కళాశాలలో బుధవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యుత్తమ ప్యాకేజీలతో మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీని ఉపయోగించి మంచి స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత విద్యార్థులదేనని ఆయన పేర్కొన్నారు.అకాడమిక్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారని అభినందనలు తెలియజేశారు.సి ఎస్ ఈ విభాగాధిపతి డాక్టర్ సుజాత మాట్లాడుతూ సీనియర్స్ కి ఘనంగా ఫేర్వెల్ ఇస్తున్న జూనియర్స్ కి అభినందనలు తెలుపుతూ వారి సీనియర్స్ జూనియర్స్ కి మంచి ఉద్యోగాలు సాధించడంలో తోడ్పడాలని తెలిపారు.స్కిల్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్ మరియు ఇతర కోర్సులలో విద్యార్థులు సర్టిఫికెట్స్ పొందడం ఆనందంగా ఉందని వాటిని ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఈ విభాగా అధ్యాపకులు,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టోన్ ప్లాంటేషన్ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జరుగుతున్న స్టోన్ ప్లాంటేషన్ (సర్వే రాళ్లు పాతడం) నిర్ణీత సమయానికి పూర్తిచేయాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి రెవిన్యూ సర్వే అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నర్సీపట్నం డివిజన్లోని మాకవరపాలెం, రోలుగుంట, రావికమతం మండలాల్లో స్టోన్ ప్లాంటేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. చిన్న పొరపాటుకు కూడా ఆస్కారమీయకుండా నూరు శాతం కచ్చితంగా సర్వే రాళ్లను వేయాలన్నారు. రీ సర్వే మూలంగా జరిగే లాభాలను రైతులకు తెలియజెప్పాలి అన్నారు. రైతుల వద్ద ఉన్న పట్టాలను పరిశీలించి తప్పొప్పులపై వారికి అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, సంబంధిత మండలాలు తాసిల్దారులు సర్వేయర్లు పాల్గొన్నారు.

## గాంధీనగరం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ, అరటి పళ్ళు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జీవీఎంసీ 82 వ వార్డు గాంధీనగరంలో బుధవారం గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి తీవ్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మందపాటి సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ప్రారంభించారు. స్థానికులు, పాదచారులకు మజ్జిగ, అరటిపళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అందరికీ ఆదర్శంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ప్రారంభించి, మజ్జిగ, అరటి పళ్ళు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కొండూరు రవీంద్రనాథ్, వెంపలి శ్రీహరి రావు, బి ఎల్ ఎన్ శర్మ, జి ఎస్ ఎన్ శేషగిరిరావు, మండా ప్రసాద్, ఓరుగంటి మణి, దంతులూరి సురేష్ బాబు, వైకాపా నాయకులు గైపూరి రాజు, ఆకుల సంతోష్, కోన ఉమ, పేలూరు కళ్యాణ్, డొంక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్. సీఎంఏ జహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రంజాన్ మాసం పండుగ సందర్భంగా, రంజాన్ 30 రోజులు సూర్యోదయం నుంచి, సూర్యాస్తమయం వరకు కనీసం మంచినీళ్లు కూడా తాగకుండా ప్రపంచంలో ముస్లింలందరూ ఉపవాసాలు చేస్తారు. ఆ సమయంలో పవిత్రంగా ప్రార్థనలు చేస్తారు. దానిలో భాగంగా రంజాన్ మాసంలో 20వ రోజున రాత్రంతా కూడా ముస్లింలు మసీదులో ప్రార్థనలు చేస్తూ, దేవుడి ప్రార్థనలో గడుపుతారు. ఆ సందర్భంగా ఎవరైతే ఉపవాసం చేస్తారో ఆ సాయంత్రం ఉపవాసం ఉపవారించుకునే సమయం ఇఫ్తార్ అంటారు. ఈరోజు 20వ రోజు సందర్భంగా, సుమారు 1000 మందికి ఇఫ్తార్ విందును డాక్టర్ జహీర్ అహ్మద్ గారు జగదాంబ జంక్షన్ లో గల మక్కా మసీదులో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ చైర్మన్ maksoodAhmed, డాక్టర్. ముస్తాక్ అహ్మద్, రిజ్వాన, డాక్టర్ జహీర్ అహ్మద్, తాజ్, ఎఫ్.ఆర్. ఖాన్, మునీర్ పాల్గొన్నారు.

## అనకాపల్లి నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పోలీసు నూతన ఎస్పీగా కె.వి.మురళి కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వేద పండితులు ఆశీర్వచనాలతో ఆయనకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలోని అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు అంకితభవంతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి కావడంతో ఏఈ ఈ లు, డి ఈ ఈ లు, ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల సభ్యులు తారువలోని క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడుని కలిసి కేక్ కట్ చేసే అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లు, సచివాలయాలు, డిజిటల్ లైబ్రరీ లు, అంగన్వాడి కేంద్రాలు, మొదలైన అన్ని నిర్మాణాలు పూర్తి నాణ్యతతో నిర్ణీతకాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రాధాన్యత భవనాల నిర్మాణలకు కావాల్సిన నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. తను బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో సాధించిన పురోగతిని ప్రజలకు చూపించాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డి ఈ జి.ఎస్.ఎస్ ప్రసాద్, కార్యదర్శి ఏ ఈ ఎల్. సత్యనారాయణ, విశాఖ జిల్లా అధ్యక్షులు డి ఈ జగదీశ్ బాబు, కార్యదర్శి ఏ ఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ బంగారమ్మ తల్లి పండుగ మహోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గొర్లివాని పాలెం గ్రామ ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి పండగ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గొర్లి అమ్మలు(గోపి) అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు. తెల్లవారుజాము 5 గంటల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ అధికార ప్రతినిధి గొర్లి గోపి, ఎంపీటీసీ గొర్లె వరలక్ష్మి ఎరుకు నాయుడు, ఉప సర్పంచ్ గొర్లి రామారావు , వార్డు మెంబర్ పైలా మాధురి అప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రొంగలి నాయుడు, గొర్లి శ్రీనివాస్, గొర్లి శివాజీ, గొర్లి గిరిబాబు, కెవి ప్రసాద్, అనకాపల్లి మోహన్,లాలం రవి,డెక్క రాము, మురళి, పైల రాధాకృష్ణ, అనకాపల్లి శివకుమార్, సిహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మికి శ్రీ పంచామృత అభిషేకం



గాజువాక, (విశాఖ సమాచారమ్): దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి సాంప్రదాయ రీతిలో మంగళధ్వని వేద మంత్రములతో ఘనంగా ఆలయ అర్చకులు పంచామృత అభిషేకాన్ని నిర్వహించారు . భక్తులు పాల్గొని పేరు గోత్రనామాలతో పంచామృత అభిషేకములు చేయించుకున్నారు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్ వి రాజశేఖర్ అమ్మవారిని దర్శించుకున్నారు విచ్చేసిన వారందరికీ అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదములు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు . కార్యక్రమంలో ఆలయ ఏఈవో రాంబాబు , ఆలయ అధికారులు సిహెచ్వి రమణ , పి రామారావు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ



గాజువాక, (విశాఖ సమాచారమ్): స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిఅన్న క్యాంటీన్లి నందు నేడు 165వ రోజు నందిరాజుతోట కి చెందిన తాతా జయ ప్రకాష్ నారాయణ- ధనలక్ష్మి 45వ పెళ్ళిరోజు సందర్భంగా వారి సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ చిరు సత్కారం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.

## 18న గజపతినగరంలో సీజీఆర్ఎఫ్ సదస్సు

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్లలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి బి.సత్యనారాయణ గురువారం తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 18వ తేదీన గజపతినగరం సబ్ డివిజన్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వినియోగదారుల అవగాహన సదస్సు జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చు తగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరు మార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అంతేకాకుండా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయంలో పోస్టల్ ద్వారా గానీ, వ్యక్తిగతంగా గానీ హాజరై ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు.

## వేగంగా రీ సర్వే ప్రక్రియ



విజయనగరం: జిల్లాలో రీ సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను, రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ జి.సాయిప్రసాదుకు వివరించారు. గురువారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి, రాష్ట్రంలో జరుగుతున్న రీసర్వే ప్రగతిపై రాష్ట్ర భూ పరిపాలన కమిషనరు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి దశలో రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో వెబ్ ల్యాండ్ ప్రగతి, పాస్ పుస్తకాలు ప్రింటింగ్, హద్దురాళ్ళు పాతడం, జిసిపి మార్కింగ్, చెకింగ్ పాయింట్స్ గుర్తింపు, డ్రోన్ ఫ్లయింగ్, గ్రౌండ్ ట్రూతింగ్ నోటీసుల పంపిణీ, సెక్షన్ (13)నోటిఫికేషన్ల ప్రగతి తదితర అంశాలలో కలెక్టర్లతో ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో హద్దురాళ్ళు పాతడం, ఖాతాలకు ఫోటో మ్యాపింగ్ తదితర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. రీ సర్వేకు సంబంధించి ఆయా ప్రక్రియల పనులను కూడా లక్ష్యం మేరకు నిర్దిష్ట కాల పరిమితిలోగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెసి మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, సర్వే శాఖ ఏడీ త్రివిక్రమరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన



పార్వతీపురం/గరుగుబిల్లి, (విశాఖ సమాచారమ్): విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి,రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన ఉల్లిబద్ర లో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి ప్రతి తరగతిలో ఉండే పాఠ్యాంశాల మాదిరిగా ఆరోగ్య విద్య పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమని అన్నారు. కాలానుగుణంగా ఎటువంటి అనారోగ్య లక్షణాలు ప్రబలుతాయి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ముఖ్యంగా రక్తహీనత పై అవగాహన కల్పిస్తూ హిమోగ్లోబిన్ శాతం 8 కంటే తక్కువగా ఉంటే తీవ్రమైన రక్తహీనత గా పరిగణిస్తామని పరీక్షలు మరియు కొన్ని లక్షణాలు ద్వారా గుర్తించ వచ్చని ముఖ్యంగా అలసట, గోళ్లు,నాలుక తెల్లగా పాలిపోవడం,ఆకలి మందగించటం, కాళ్ళు ఉబ్బడం,కీళ్ల నొప్పులు మొదలగు వాటి ద్వారా గుర్తించ వచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో వైద్య సిబ్బంది వెంటనే హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ప్రతి రోజూ వేయించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని, పౌష్టికాహారం తీసుకోవడం అవశ్యకమని డిఐఒ జగన్మోహనరావు సూచించారు.

అనంతరం విద్యార్థులకు వైద్య సిబ్బందిచే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె.అన్నపూర్ణ (ఇంచార్జి), ఎమ్ జానకి, సూపర్ వైజర్ జయగౌడ్, ఎ ఎన్ ఎమ్ మాలతమ్మ, ఆశాకార్య కర్తలు పాల్గొన్నారు.

## అన్నవరం పీహెచ్ సీని తనిఖీ చేసిన ఐటిడిఎ పీవో



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పాలకొండ మండలం అన్నవరం పీహెచ్ సీని సీతంపేట ఐటిడిఎ పీవో కల్పనా కుమారి గురువారం తనిఖీ చేశారు. ఆసుపత్రి మెడికల్ రికార్డులను ఆమె పరిశీలించారు. ఫార్మసీకి సంబంధించిన రికార్డులు లేదని చెప్పడంపై ఫార్మాసిస్ట్ ను ప్రశ్నించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆసుపత్రి పరిసరాలు వెంటనే పరిశుభ్రం చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. వైద్యాధికారులు విధులలో లేకపోవడంపై ప్రశ్నించగా, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి వెళ్లారని సిబ్బంది తెలియజేసారు.

**ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పీవో**

పాలకొండలో ఆశ్రమ పాఠశాలను ఐటిడిఎ పీవో తనిఖీ చేశారు. పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులకు హిందీ పాఠ్యంశాలపై పరిజ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.ఇంకా సులభంగా అర్థం అయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. పాఠశాల పరిసరాలు, కిచెన్ బాగులేకపోవడం స్పందించి పరిశుభ్రంగా ఉంచాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రామ్మోహనరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాత్సల్య దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు ఇంటి వద్దకే అందజేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన దరఖాస్తుదారులకు అవసరమైన సర్టిఫికెట్లను ఇంటి వద్దకే అందజేయాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా జనసేన పార్టీ నాయకులు గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు షరీఫ్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మిషన్ వాత్సల్య పథకాన్ని ఐసిడిఎస్ అధికారులు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలంటూ ప్రకటన చేశారన్నారు. ఈ ప్రకటనలో భాగంగా తల్లి,దండ్రి లేదా తల్లిదండ్రులు లేని వారు అభాగ్యులు, అనాథలు, నిరుపేదలు ఆయన పిల్లలు కు రూ.4,000లు ఇస్తారని ఈ నోటిఫికేషన్ సారాంశం అన్నారు. అయితే వాత్సల్యకు దరఖాస్తు చేసుకోవాలంటే మృతి చెందిన తల్లి లేదా తండ్రి తల్లిదండ్రుల డెత్ సర్టిఫికెట్, పిల్లలు భర్త సర్టిఫికెట్, జాయింట్ అకౌంట్, స్టడీ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితరవి ఉండాలని సంబంధిత అధికారులు నోటిఫికేషన్లు పేర్కొన్నారన్నారు. ఆయా సర్టిఫికెట్లకు అర్హులైన వారు సచివాలయానికి వెళితే ముప్పు తుప్పలు పెడుతున్నట్లు దరఖాస్తుదారులు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థలో వాలంటీర్ల ద్వారా అవసరమైన సేవలు ఇంటి వద్దకే అందిస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు అవి కేవలం ప్రకటనకే పరిమితం అయ్యాయన్నారు. దరఖాస్తుదారులు సచివాలయం వద్ద ఆయ సర్టిఫికెట్లకు దరఖాస్తు చేస్తే అక్కడనుండి కష్టాలు ఆరంభం అవుతున్నాయన్నారు. సర్టిఫికెట్ల జారీలో కీలక పాత్రధారులైన వీఆర్వోలు దొరకడం గగనమవుతుందన్నారు. అంతేకాకుండా సచివాలయంలో దరఖాస్తు చేసి ఎప్పటిలాగే పాత పద్ధతిలో విఆర్ఓ, ఆర్ఐ, తాసిల్దార్ వద్దకు పరుగులెత్తాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం లేటు భర్త, డెత్ సర్టిఫికెట్లకు ఆర్డిఓ ఆఫీసుకు కూడా పరుగులు తీసే పరిస్థితి ఉందన్నారు, పేద, కూలి బతుకులతో నిర్లక్ష్యరాస్యులైన దరఖాస్తుదారులు రోజుల తరబడి కార్యాలయాలు చుట్టూ తిరగటం, సంబంధిత అధికారులు దొరకకపోవడం, ఏ ఫారం ఎక్కడ దొరుకుతుందో, ఎక్కడ పెట్టాలో, ఎక్కడికి వెళ్ళాలో తెలియక దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఆయా సర్టిఫికెట్లకు నేరుగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ప్రజలు చేయించుకునే వారన్నారు ఇప్పుడు అదనంగా సచివాలయాలు రావడంతో దరఖాస్తు చేసుకునేటప్పుడు ఒకసారి వెళ్ళటం, మళ్లీ తాసిల్దార్, ఆర్డీవో కార్యాలయాల పనులు పూర్తయ్యాక మళ్ళీ సర్టిఫికెట్లు తీసుకునేందుకు మరోసారి వెళ్లడం వలన సచివాలయాలు అదనపు భారంగా తయారయ్యాయన్నారు. అంతేగాని ఈ విషయంలో సచివాలయాల వలన ప్రయోజనం లేదని దరఖాస్తుదారులు ఆవేదన చెందుతున్నారన్నారు. కాబట్టి తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మిషన్ వాత్సల్య దరఖాస్తుదారులకు వాలంటీర్ల ద్వారా అవసరమైన సర్టిఫికెట్లు ఇంటి వద్దకే అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి గురు వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు నమోదుకు వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉంటాయని, ఆ సమయంలో మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ అంశం పరిశీలించాలని ఆయన అన్నారు. డూప్లికేట్ ఓట్లు, ఒకే వ్యక్తికి ఎక్కువ ఎపిక్ కార్డులు, పలు చోట్ల ఓటు హక్కు ఉండటం వంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. 18 - 19 సంవత్సరాల యువతను ఓటర్లుగా నమోదుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జనాభా , ఓటర్ల నిష్పత్తి., జెండర్ నిష్పత్తిని గమనించాలని ఆయన చెప్పారు. ఓటర్ల తొలగింపు సూమోటోగా చేపట్టరాదని, సంబంధిత ఓటరుకు నోటీస్ జారీ చేసి నిర్ధారణ అనంతరం తొలగింపు చేయాలని ఆయన అన్నారు. రెండు శాతం కంటే ఎక్కువగా తొలగింపులు ఉంటే ఉప తహశీల్దార్ లేదా తహశీల్దార్ విధిగా పరిశీలించాలని అన్నారు. నాలుగు శాతం కంటే ఎక్కువ నమోదులు ఉంటే ఓటరు నమోదు అధికారులు లేదా సహాయ ఓటరు నమోదు అధికారులు పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు ఉంటే గుర్తించాలని ఆయన సూచించారు. 18-19 సంవత్సరాల వయస్సు గల ప్రతిపాదిత ఓటరు జాబితా, నిరాశ్రయులు, ట్రాన్స్ జెండర్లు, ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ జాబితాలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులను తరచూ మార్పు చేయరాదని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించి చర్యలు చేపట్టామని అన్నారు. ఓటర్ల తొలగింపును ఎన్నికల సంఘం సూచనల మేరకు చేపడుతున్నామని ఆయన వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి వేతనదారులు సమస్యలను తెలుసుకుంటున్న టిడిపి నాయకులు గర్భపు ఉదయభాను



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గం లో వేతనదారులు వద్ద అభిమానం పెంచుకున్న తెలుగుదేశం సీనియర్ నాయకులు గర్భపు ఉదయభాను ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారియొక్క సమస్యలు తెలుసుకుంటున్నారు.వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ని గెలిపిస్తే మీ యొక్క సమస్యలు ను పరిష్కరిస్తామన్నారు. పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం, జగ్గు నాయుడు పేట, మరియు రామవరం, రెడ్డి వాని వలస గ్రామంలో ఉపాధి హామీ వేతనదారులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని మళ్లీ మంచి రోజులు రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని విజ్ఞప్తి చేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గర్భాపు ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

## పని హక్కును సాధిద్దాం- ఉపాధి పథకాన్ని కాపాడుకుందాం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పని హక్కును సాధిద్దాం- ఉపాధి పథకాన్ని కాపాడుకుందాం అని అఖిల భారత గ్రామీణ, వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. సంఘం తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, చినగొడబ పంచాయతి కేంద్రంలో ని ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు పన్నాగం పన్నుతున్నాయని ఆరోపించారు. అందులో భాగంగా పని వేళలు పెంచుతూ కూలీలను ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కావున ప్రభుత్వాలు పని గంటలు కుదించి పాత విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు అందించి 200 పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలని అన్నారు. వీటన్నింటిపై ఏప్రిల్ 17న విజయవాడ లోని ధర్నా చౌక్ వద్ద నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని, కావున మీరంతా హాజరై ఈ కార్యక్రమాయన్ని జయప్రదం చేయాలని కోరారు.

## స్పందించిన బలభద్రపురం గ్రామపంచాయతీ



బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో గ్రామ పంచాయతీ వారు స్పందన కు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తమ్ చేస్తున్నారు.. వివరాలు లో కి వెళితే ప్రస్తుతం సూర్యభగవానుడు ప్రతాపనికి ప్రజలు తట్టుకోలేక పోతున్నారు.. మే నెల లో వచ్చే ఎండ తీవ్రత ముందు గా నే మార్చి నుండి ఎక్కువ అవ్వడం తో అటు ప్రజలు, స్కూల్ విద్యార్థులు, ప్రయాణికులు, బాటసారులు రైతులు ఇలా ప్రతీ ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారు బయటకు రావాలి అంటే భయపడుతున్నారు కానీ రాక తప్పదు. అయితే కొంతమంది గ్రామ ప్రజలు ప్రయాణికులు రోడ్డు బస్టాండ్ లో దాహం తీర్చడానికి చలివేంద్రం అనేది ఏర్పాటు చేస్తే చాలా మంచిది అని బలభద్రపురం సమస్యలు సమాచారం సామాజిక మా ధ్యమాలలో చెప్పడం తో అది విని మేము విన్నాం మేము ఉన్నాం అంటు గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు త్వరలో లో నే పంచాయతీ నుండి చలివేంద్రం ఏర్పాటు చేస్తాం అని మాట ఇవ్వడం నాలుగు రోజులలో, బిక్కవోలు మండలం వ్యవసాయసలహా, మండల చైర్మన్ గ్రామ ఉప సర్పంచ్ నల్లమిల్లి వెంకటరెడ్డి సర్పంచ్ బుంగ రామారావు తో చర్చించి బలభద్రపురం బస్టాండ్ వద్ద గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు గ్రామ సర్పంచ్ బుంగ రామారావు చలివేంద్రము ప్రారంభించారు ప్రయాణికులు కు, రైతులు కు విద్యార్థుల కు మజ్జిగ వేసి వారు కి దాహం తీర్చారు ప్రతీ ఒక్క రు కూడా గ్రామ పంచాయతీ వారు కి ధన్యవాదాలు తెలియచేశారు. కార్యదర్శి మల్లేశ్వర రావ్ మాట్లాడుతు ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువ గా ఉండడం ప్రజలు ప్రయాణికులు,విద్యార్థుల ఎక్కువ ఇబ్బంది పడడం వలన, బలభద్రపురం సమస్య లు సమాచారం గ్రూప్ లో ఎవరు అయినా దాతలు వస్తే బాగుంటుంది అనడం తో గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో సర్పంచ్, బుంగ రామారావు గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి తో సంప్రదించి మంచి కార్యక్రమం మన పంచాయతీ ద్వారా చెయ్యాలి ఈ రోజు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఇంకా రెండు చోట్ల ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది అని తెలియచేశారు... ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బుంగరామారావ్, వాలంటీర్ లు పంచాయతీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

# "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమంలో అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం, పార్వతీపురం మండలం, చినబొండపల్లి గ్రామంలో గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వైసీపీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని వారికి మన వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక వైయస్ జగన్ 4ఏళ్ల పాలనలో చేకూరిన లబ్ధి, ప్రజలు పొందిన ప్రయోజనాలతో పాటు గత ప్రభుత్వంలో ప్రజలు మోసపోయిన వైనాన్ని, మోసగించిన విధానాన్ని అర్థం అయ్యేలా రెండు ప్రభుత్వాలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి అన్నది వివరించడంతో పాటు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన గొప్పతనం తెలపడం జరిగినది. అలానే మెగా పీపుల్ సర్వేలో బాగంగా ప్రజా మద్దతు పుస్తకంలో పొందుపరిచిన ఐదు ప్రశ్నలను నేరుగా వారికి అడిగి అవును అని సమాధానం చెప్పినట్లయితే బుక్ లో టిక్ మార్క్ పెట్టి వారికి రసీదులు అందించి వారిచే మా భవిష్యత్తు మా పిల్లల భవిష్యత్కు జగన్ అన్నతోనే సాధ్యం అని మా నమ్మకం నువ్వే జగన్ వారంత తమ మద్దతు తెలుపగా వారి ఇంటి డోరుపై జగనన్నే మా భవిష్యత్తు అనే స్టికర్ ను మరియు ఫోన్ పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగడం జరిగినది.సీఎం జగన్ పాలనపై నమ్మకం ఉంచి భవిష్యత్తులో కూడా మళ్లీ ఆయన పాలనే కావాలని, రావాలని ప్రజలు అంతా విశ్వసించడంతో పాటుగా ప్రభుత్వానికి మద్దతుగా వారి ఫోన్ల ద్వారా మిస్డ్ కాల్స్ ఇచ్చి కుటుంబాలు అన్నే పూర్తి స్థాయి మద్దతు తెలపడం జరిగినది. పై కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తున్న మన ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రతిపక్షాలు, పగటివేషగాళ్లు లేనిపోని కల్లబొల్లి మాటలు, అబద్ధాలు, మాయ మాటలు చెపుతారని వాటిని ఏవీ నమ్మకుండా గొప్ప ప్రజాసంక్షేమ పాలనను కొనసాగిస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి మీ అందరి మద్దతు ప్రకటించి బాసటగా నిలిచి మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆయనను సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, సర్పంచ్ గండి శంకర్రావు, ఎంపీటీసీ సభ్యులు భంకూరు రవి కుమార్, జేసిఎస్ కన్వీనర్ బంకపల్లి వాసుదేవరావు, వైసీపీ సీనియర్ నాయకులు వి గరురాజు, బి సత్యన్నారాయణ మూర్తి, మిరియాల కామేష్, బి మన్మధరావు, పోలినాయుడు, మద్రాపు వాసుదేవరావు, వైసీపీ కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం కొండాపురం గ్రామంలో రైతు సంఘం సమావేశం కిమిడి రామ్మూర్తినాయుడు అధ్యక్షుతన జరిగింది. 17 మందితో ఆ గ్రామ నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

గ్రామ కమిటీ అధ్యక్షులుగా బలగ దుర్గారావు (గ్రామ మాజీ సర్పంచ్), కార్యదర్శిగా మజ్జి సన్యాసినాయుడు, ఉపాధ్యక్షులుగా బచ్చల పారినాయుడు,సహాయ కార్యదర్శిగా చిన్నాన్న మురళి, కోశాధికారిగా కిమిడి త్రిపురాంతకరావు లను ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ రైతులలో ఉత్సాహం నింపి రైతన్నలను నూతన సాగు విధానంలోన, వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మరియు భూసార పరీక్షలు చేయించడం అవసరమైన ఎరువులు,మేలు రకం విత్తనాలు అధిక దిగుబడులు మరియు మార్కెట్ అవసరాలును బట్టి పంటలు పండించడం వంటి అంశాల్లో గ్రామ కమిటీ చొరవ చూపాలని, ఆ రకమైన చైతన్యాన్ని గ్రామ కమిటీలకు సంఘం వివిధ అంశాలలో నిష్ణాలతో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

పాలకులు వ్యవసాయాన్ని నట్టేట ముంచే విధానాలకు వ్యతిరేకంగా పోరాటంలో రైతులను చైతన్య తీసుకురావడానికి పని చేయాలని పిలుపునిచ్చారు. మే 8,,9 తేదీల్లో పార్వతీపురం పట్టణంలో జరిగే పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ మహాసభలకు గ్రామం నుంచి రైతులు పెద్ద ఎత్తున కదలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బచ్చల రామ్మూర్తి,లంక మోహన్ రావు, బలగల లక్ష్యం నాయుడు, పిట్ట రమణ,నెల్లి స్వామి నాయుడు, గొర్ల అప్పలనాయుడు, కల్లేపల్లి నరసింహులు,భూముల రమణ, బలగ సాంబ మూర్తి తదితరులు పాల్గొన్నారు.జిల్లా మహాసభల ఏర్పాటుకు మరియు ఉద్యమ అవసరాలకు కావలసిన నిధుల సమీకరణ చేసి మహాసభలు నాటికి జిల్లా నాయకత్వానికి అందిస్తామని నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ ప్రకటించింది.

# గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కరణం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట సచివాలయం 2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటల నుండి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీసిన చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ..నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ, పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా, అవినీతి లేనివిధంగా పథకాలును అందిస్తున్నారని, ఈ పథకాలు మరింత సమర్థవంతంగా, పటిష్టంగా అమలు చేసేందుకు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు, సూచనలకోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మ శ్రీ ప్రజలకు వివరించారు.

అర్హత ఉండి సాంకేతిక, ఇతర కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింపచేయాలని సంబంధిత శాఖాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలని గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ్, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి,మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు,మండల ఎంపీపీ పైల రాజు, వైస్ ఎంపీపీ దంట్ల రమణ, సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవ, శీలం శంకర్రావు,కేదర్శెట్టి గున్నాజీ, ఎంపీటీసీలు శంకర్రావు, పూడి దేవ, పైల చిన్నమ్మలు,సచివాలయ సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు,అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, సంబంధిత ఉద్యోగులందరూ స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు వాలంటీర్లు పాల్గొన్నారు.

# సింహాద్రి ఎన్టీపీసీకి ప్లాటినం అవార్డు




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్టిపిసి సింహాద్రికి ఈనెల 11న గోవాలోని సిడేడ్ డిలో జరిగిన అపెక్స్ ఇండియా-గ్రీన్ లీఫ్ అవార్డు వేడుక ద్వారా ఎన్విరాన్మెంటల్ ఎక్సలెన్స్ కేటగిరీ కింద ప్లాటినం అవార్డు లభించింది. ఎన్టిపిసి - సింహాద్రి పర్యావరణ రంగంలో చేస్తున్న కృషిలో గ్రూప్ జనరల్ మేనేజర్ -సింహాద్రి సంజయ్ కుమార్ సిన్హా మరియు ఏజీఎం డా. వి జయన్‌లకు షీల్డ్ మరియు సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్ లభించింది.

ఎన్టిపిసి సింహాద్రి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడం ద్వారా చట్టబద్ధమైన సంస్థల ఆదేశాలను పాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది మరియు వివిధ పర్యావరణ పరిరక్షణ సంబంధిత కార్యకలాపాలను అనుబంధించడంలో ఎల్లప్పుడూ ముందు రన్నర్‌గా ఉంటుంది. గ్రీన్ పవర్ పట్ల దాని ప్రాధాన్యతా నిబద్ధతకు అండగా నిలుస్తూ, ఎన్ టి పి సి సింహాద్రి ఫ్లై యాష్ వినియోగం యొక్క అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు మొట్టమొదటిసారిగా నానో కాంక్రీట్ అగ్రిగేట్ భవనాన్ని అభివృద్ధి చేసింది. 76 % ఫ్లై యాష్‌తో, ఈ ఆవిష్కరణ - సహజ రాయి మొత్తానికి పూర్తి ప్రత్యామ్నాయం, పరిశ్రమ కార్యకలాపాల యొక్క భారీ పరిధిని మరింత వేగవంతం చేస్తూ, పవర్ పరిశ్రమ ఉప-ఉత్పత్తుల వినియోగానికి వంద శాతం కొత్త బెంచ్‌మార్క్‌ని సెట్ చేసిందని తెలిపారు.

# ఎన్‌డిపిఎస్ కేసులో నలుగురిని అరెస్టు చేసి 800 గ్రాముల గంజాయిని సీజ్ చేసిన పోలీస్ అధికారులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక NDPS కేసులో ఒక కేసు నమోదు చేసి, నలుగురిని అరెస్టు చేసి 800 గ్రాముల గంజాయిని సీజ్ చేయడం జరిగినది.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరి మరియు క్రైమ్ బీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 319 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 66 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 115 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 36 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1620 కేసులు నమోదు చేశారు. ఆటో వయోలెషన్ కేసులు 126 మరియు ఆర్టీసీ బస్ వయోలెషన్ కేసులు 08 నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 63 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నగరంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా నగర పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకొన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# క్షయవ్యాధి బాధితులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** జాతీయ క్షయ నివారణ కార్యక్రమం లో భాగంగా ప్రధానమంత్రి టీబి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమను ఇండియన్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ చేపట్టింది. రెడ్ క్రాస్ పరిపాలన భవనం శ్రీకాకుళం నందు 70 మంది క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికార కిట్లను పంపిణీ చేయడమైనది. డాక్టర్ దానేటి శ్రీధర్, ది సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం, బరాటం ముత్యాలమ్మ సౌజన్యంతో సమకూర్చిన న్యూట్రిషన్ కిట్టులను అతిథులు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్రావు ,ప్రముఖ వైద్య నిపుణులు ఎయిడ్స్ కుష్టి వ్యాధి, టీబీ నివారణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారిని డాక్టర్ ఎన్. అనురాధ, డాక్టర్ దానేటి శ్రీధర్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు ప్రసాద్ రావు, బి చిన్మయిరావ్, శ్యాంసుందర్ రావు హాజరై అందజేశారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ దాతల సహకారంతో రోగులు కోలుకోవడానికి పోషక ఆహార కిట్లు అందిస్తున్నామని ఇతరులు కూడా సహకారం అందించి పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ అనురాధ గారు మాట్లాడుతూ గ్రామం తప్పకుండా రోగులు మందులు వాడాలని, శారీరిక శ్రమ తగిన పోషకాహారం తీసుకుంటే సాధారణ ఆరోగ్యవంతుడిగా తయారవుతారని అన్నారు. డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా మొత్తం 1850 మంది టీబీ బాధితులున్నారు వీరిలో మహిళలకు అవసరమైన సిటీ స్కాన్, ఎక్రే , డాక్టర్ ఓ పి తదితర పరీక్షలన్నీ 50% రాయితీతో అందించబడునని ఈ అవకాశం సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ కె.సత్యనారాయణ, బి శ్రీధర్, పి చైతన్య కుమార్, సతీష్ కుమార్, పవన్, మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రూట్స్ మీద ఉప్పు, కారం వేసుకుని తింటున్నారా..?



పండ్లు పోషకాల పవర్‌హౌస్ అని చెప్పొచ్చు. పండ్లలో మన ఆరోగ్యానికి మేలు చేసే.. విటమిన్లు, మినరల్స్, ఫైబర్, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో క్యాలరీలు, సోడియం, ఫ్యాట్ తక్కువగా ఉంటాయి. రోజూ మన డైట్‌లో పండ్లు తీసుకుంటే.. గుండె సమస్యలు, క్యాన్సర్, షుగర్ వంటి అనారోగ్యాల ముప్పు తగ్గుతుంది. అందుకే పండ్లు తినడానికి చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. కొంతమంది జామకాయ, బత్తాయి, నారింజ, మామిడికాయ మీద.. ఉప్పు, కారం, చాట్ మసాలా చల్లుకుని తింటూ ఉంటారు. పచ్చకాయ, పైనాపిల్, కర్బూజ వంటి పండ్ల మీద చక్కెర చల్లుకుని వాటి టేస్ట్ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇలా ఉప్పు, చక్కెర, చాట్‌మసాలా చల్లుకుని తింటే.. పండ్ల టేస్ట్ పెరుగుతుంది కానీ, పోషకాలు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో అధికంగా ఉండే సోడియం మీ ఆరోగ్యానికి హాని చేస్తుందని చెబుతున్నారు.

**బరువు పెరుగుతారు..** పండ్లపై చక్కెర వేసుకుని తింటే.. క్యాలరీల ఇన్‌టేక్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చక్కెర ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో క్యాలరీలు పెరుగుతాయి. దీని కారణంగా బరువు పెరిగే అవకాశం ఉంది.

**పోషకాలు పోతాయి..** ఫ్రూట్స్ మీద.. ఉప్పు, చాట్ మసాలా చల్లుకుని తింటే.. వాటిలోని పోషకాలు బయటుకు వెళ్లిపోతాయని నిపుణులు చెబుతున్నారు. పండ్లలోని విటమిన్లు, మినరల్స్ నీరు రూపంలో బయటకు వచ్చేస్తాయి. ఉప్పు వేసుకుని పండ్లు తిన్నా.. మన శరీరానికి ఎలాంటి లాభం ఉండదని నిపుణులు అంటున్నారు.

**కిడ్నీలకు మంచిది కాదు..** పండ్లపై ఉప్పు వేసుకుని తింటే.. మన శరీరంలో సోడియం స్థాయిలు పెరుగుతాయి. సోడియం మన శరీరంలో నీటిని నిలుపుకునేలా చేస్తుంది, ఇది మూత్రపిండాలకు హాని చేస్తుంది. మీరు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నా, కిడ్నీ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే.. ఈ అలవాటు మానుకోవడం మంచిది.

**ఉబ్బరానికి కారణం అవుతుంది..** పండ్లపై ఉప్పు, మసాలా వేసుకుని తింటే.. కడుపు ఉబ్బరానికి దారితీస్తుంది. ఈ అల వాటు వల్ల pH స్థాయిలు దెబ్బతింటాయి, సోడియం శరీరంలో నీటిని నిలుపుకునేలా చేస్తుంది. దీనివల్ల కడుపు ఉబ్బరంగా ఉంటుంది. మీకు రోజంతా అసౌకర్యంగా అనిపిస్తుంది.

**వాటి బదులు.. ఇవి చల్లుకోండి..** మీకు పండ్లపై ఉప్పు, చాట్ మసాలా చల్లుకుని తినే అలవాటు ఉంటే.. అది మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాటికి బదులుగా యాలకులు, మిరియాల పొడి వేసుకోండి. ఇవి పండ్ల టేస్ట్‌ను పెంచుతాయి. శీతాకాలంలో.. దాల్చినచెక్క, లవంగాల పొడిని కూడా చల్లుకోవచ్చు. ఇవి మీ ఆరోగ్యానికీ మేలు చేస్తాయి.

# స్ట్రోక్ వచ్చినప్పుడు బాడీలో ఏం జరుగుతుంది..



బ్రెయిన్ అటాక్.. బ్రెయిన్‌లోని కొంత భాగానికి రక్త సరఫరా ఆగిపోయినప్పుడు, లోపల ఏదైనా రక్త నాళం పగిలినప్పుడు బ్రెయిన్‌పై ఎఫెక్ట్ పడి దెబ్బతినడం, స్ట్రోక్ వస్తుంది. ఇది కొన్నిసార్లు ప్రమాదకరంగా కూడా మారుతుంది. ఇది వచ్చినప్పుడు అలర్ట్‌గా లేకపోతే ప్రాణాల మీదకి వస్తుంది. కాబట్టి, దీని గురించి ప్రతి ఒక్కరూ ముందు నుంచి జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**స్ట్రోక్ వచ్చినప్పుడు ఏం జరుగుతుంది..** స్ట్రోక్ వచ్చినప్పుడు బ్రెయిన్ మన కదలికలను నియంత్రిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. జీర్ణక్రియ తగ్గిపోతుంది. బ్రెయిన్ సరిగ్గా పనిచేయాలంటే ఆక్సిజన్ అవసరం. ధమనులు మెదడులోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ఎక్కువగా ఉన్న రక్తాన్ని అందిస్తాయి. రక్త ప్రవాహాన్ని నిరోధించేందుకు ఏదైనా జరిగితే మెదడులోని కణాలు నిమిషాల్లోనే చనిపోతాయి. ఎందుకంటే వాటికి ఆక్సిజన్ అందదు. దీని వల్ల స్ట్రోక్ వస్తుంది.

**స్ట్రోక్ రకాలు..**

స్ట్రోక్‌లో రెండు రకాలు ఉన్నాయి. అవి..

ఇస్కీమిక్ స్ట్రోక్, హెమరేజిక్ స్ట్రోక్..

**ఇస్కీమిక్ స్ట్రోక్..** దీనినే మినీ స్ట్రోక్ అని అంటారు. ఇది నిజానికి కాస్త భిన్నంగా ఉంటుంది. మెదడుకి రక్తప్రసరణని కొద్ది సమయం నిలిపి వేస్తుంది. ఇది 5 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉండదు.

**హెమరేజిక్ స్ట్రోక్..** మెదడులోని ధమని రక్తాన్ని లీక్ చేసినప్పుడు, విచ్ఛిన్నం చేసినప్పుడు హెమరేజిక్ స్ట్రోక్ వస్తుంది. లీక్ అయిన రక్తం మెదడు కణాలపై ఒత్తిడిని కలిగించి వాటిని దెబ్బతీస్తుంది.

**కారణాలు..** బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి చాలా కారణాలే ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా..

వయసు పెరగడం వల్ల సమస్య వస్తుంది.

అయితే ఈ మధ్యకాలంలో వయసు తక్కువగా ఉన్నవారికి కూడా వస్తుంది.

సరైన లైఫ్‌స్టైల్ లేని కారణంగా ఈ సమస్య వస్తుంది.

**లక్షణాలు..** స్ట్రోక్ వచ్చినప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

నడవలేకపోవడం, ముఖం వైపు వంగిపోవడం, చేతులు బలహీనంగా ఉండడం, రెండు చేతులని పైకి లేపలేకపోవడం, మాట్లాడలేకపోవడం, మాట్లాడినప్పుడు ఇబ్బందిగా ఉండడం.

ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే డాక్టర్‌ని కలవడం, అంబులెన్స్‌కి కాల్ చేయడం ముఖ్యం.

**దృష్టి సమస్యలు..** స్ట్రోక్ వచ్చినప్పుడు సరిగ్గా కళ్ళు కనిపించవు. మీ బ్రెయిన్‌లో ఇబ్బంది ఉంటే సరిగ్గా కళ్ళు కనిపించవు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కళ్ళు కనిపించనప్పుడు వెంటనే డాక్టర్‌ని కలవాలి.

**తలనొప్పి..** స్ట్రోక్ వచ్చే ముందు తలనొప్పి కూడా ఉంటుంది. మెదడులోని రక్తనాళం పగిలినప్పుడు హెమరేజిక్ స్ట్రోక్ వస్తుంది. ఇది హైబీపి వల్ల ఉంటుంది. ఇది సాధారణంగా ఉంటుంది. దీనినే ఇస్కీమిక్ స్ట్రోక్ అంటారు. బ్రెయిన్‌కి రక్త సరఫరాని ఆపివేసినప్పుడు ఈ సమస్య వస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి కారణంగా ఈ సమస్యలన్నీ వస్తాయి.

వాంతులు..

స్ట్రోక్ రావడానికి ముందు కొంతమందిలో వికారం, వాంతులు ఉంటాయి. ఇవి వస్తే స్ట్రోక్ వస్తుందని కాదు. ఈ లక్షణాలన్నీ ఉంటే వెంటనే డాక్టర్‌ని సంప్రదిస్తే వారు మిమ్మల్ని పరీక్షించి సమస్య ఏంటో చెబుతారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

సమస్య రాకుండా ఉండేందుకు కొన్ని లైఫ్‌స్టైల్ చేంజెస్ పాటించాలి. సిగరెట్స్, పొగాకుకి దూరంగా ఉండడం, హెల్దీ ఫుడ్స్ తీసుకోవడం, సరైన బరువుని మెంటెయిన్ చేయడం, రెగ్యులర్ వర్కౌట్ చేయడం, ఆల్కహాల్ అలవాటుని తగ్గించడం పూర్తిగా మానేయడం మంచిదని చెబుతున్నారు.

# డైట్‌లో ఈ ఆకులుంటే చాలు



స్థూలకాయం అతి పెద్ద సమస్య. ఎందుకంటే ఈ ఒక్క సమస్యతో వివిధ రకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతుంటాయి. అందుకే బరువు తగ్గించుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండదు. కొంతమంది డైటింగ్ చేస్తే కొంతమంది వ్యాయామంపై ఆధారపడుతుంటారు. అయినా బరువు తగ్గించుకోలేకపోతుంటారు.

అయితే కొన్ని చిట్కాలతో అధిక బరువు సమస్య నుంచి సులభంగా విముక్తి పొందవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. మీ డైట్‌లో కొన్ని ఆకులు చేర్చాల్సి ఉంటుంది. బరువు తగ్గించుకునేందుకు ఈ ఆకులు చాలా అద్భుతంగా పనిచేస్తాయి. శరీరంలో పేరుకుపోయే అదనపు కొవ్వు చాలా వేగంగా కరిగిపోతుంది. బరువు తగ్గించేందుకు పాటించాల్సిన చిట్కాలేంటో తెలుసుకుందాం..

**పుదీనాతో కలిగే లాభాలు:** అధిక బరువుతో ఇబ్బంది పడుతుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పుదీనా ఆకులతో ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చు. తక్షణం పుదీనా ఆకుల్ని డైట్‌లో భాగంగా చేసుకోవాలి. పుదీనా ఆకలిని నియంత్రించే పనిచేస్తుంది. సులభంగా బరువు తగ్గించవచ్చు. పుదీనాలో ఉండే పోషక గుణాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. పుదీనా డ్రింక్ ప్రతిరోజూ పరగడుపున తీసుకుంటే బరువు సులభంగా తగ్గుతారు. లేదా ఇతర రూపాల్లో కూడా పుదీనా ఆకుల్ని సేవించవచ్చు.

**కరివేపాకు ప్రయోజనాలు:** కరివేపాకు బరువు తగ్గించే ప్రక్రియలో అద్భుతంగా పనిచేస్తుంది. ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేదే. మార్కెట్‌లో కూడా విరివిగా లభిస్తుంది. సాధారణంగా వంటల్లో రుచి కోసం కరివేపాకు వినియోగిస్తుంటారు. కానీ ఆరోగ్యపరంగా కరివేపాకుతో చాలా ప్రయోజనాలున్నాయి. కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ప్రతి రోజూ ఉదయం పరగడుపున కరివేపాకు తీసుకోవాలి. దీనివల్ల మెటబోలిజం వేగవంతమౌతుంది. శరీరంలో పేరుకున్న అదనపు కొవ్వు కరుగుతుంది. అయితే రోజూ క్రమం తప్పకుండా తీసుకోవాలి.

# వేసవిలో రాత్రి పడుకునే ముందు ముఖానికి ఇవి రాసుకుంటే చర్మం అందంగా ఆరోగ్యంగా ఉంటుంది



చలికాలంలో చర్మ సంరక్షణకు ఎంత శ్రద్ధ తీసుకుంటామో, వేసవిలో కూడా చర్మాన్ని, చర్మాన్ని సంరక్షించుకోవాలి. వేసవిలో చర్మం జిడ్డుగా మారుతుంది. వేసవిలో వచ్చే చర్మ సమస్యలకు మార్కెట్‌లో చాలా రెమెడీస్ అందుబాటులో ఉన్నాయి. అయితే ఇది అందరి చర్మానికి సరిపోతుందని చెప్పలేం.

అందుకు వేసవిలో చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఈ ఉత్పత్తులను రెగ్యులర్ గా అప్లై చేయడం వల్ల చర్మాన్ని అంతర్గతంగా శుభ్రపరచడమే కాకుండా, మొటిమలు, నల్ల మచ్చలు, కళ్ల కింద నల్లటి వలయాలు మొదలైన సమస్యలు కూడా తొలగిపోతాయి.

పెరుగు ఆరోగ్యానికి, చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. పెరుగులో విటమిన్ డీ, క్యాల్షియం మరియు ప్రొటీన్లు ఉంటాయి. ఇది చర్మాన్ని మెరిసేలా చేస్తుంది మరియు నల్ల మచ్చలను కూడా తొలగిస్తుంది.

వేసవిలో పెరుగును రాత్రిపూట ముఖానికి పట్టించి చేతులతో మసాజ్ చేయాలి. మూడు నాలుగు నిమిషాల పాటు మసాజ్ చేస్తే సరిపోతుంది. మసాజ్ చేసి వదిలేసి, ఉదయాన్నే నీళ్లతో ముఖం కడుక్కోవాలి. పెరుగు పిగ్మెంటేషన్‌తో పాటు టానింగ్‌ను తొలగిస్తుంది.

దోసకాయ రసం వేసవిలో దోసకాయ రసాన్ని రాత్రిపూట ముఖానికి రాసుకుంటే చర్మం చల్లబడి వేసవిలో వచ్చే చర్మపు చికాకును తగ్గిస్తుంది. దాని రసాన్ని తీయడానికి దోసకాయను తురుముకోవాలి. దాని నుండి రసం తీయండి.

రాత్రి పడుకునే ముందు ఈ రసాన్ని ముఖానికి పల్చగా రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు తొలగిపోవడమే కాకుండా చర్మం మెరుగుపడుతుంది.

అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకోవడం వల్ల వేసవిలో స్కిన్ ట్యానింగ్ సమస్య తొలగిపోయి చర్మం మృదువుగా మారుతుంది. రాత్రిపూట అలోవెరా జెల్‌ను ముఖానికి రాసుకుని మర్దన చేసి ఉదయం ముఖం కడుక్కోవాలి. దీంతో మొటిమల సమస్య తొలగిపోయి చర్మం మెరుగుపడుతుంది.

బాదం నూనె చర్మానికి చాలా మేలు చేస్తుంది. వేసవిలో పడుకునే ముందు బాదం నూనెతో మీ ముఖాన్ని మసాజ్ చేయండి. ఇది అంతర్గతంగా చర్మాన్ని రిపేర్ చేసి చర్మాన్ని మెరిపిస్తుంది. బాదం నూనె UV కిరణాల హానికరమైన ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది మరియు ముఖం నుండి మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది.

ఆలివ్ నూనె ఇది చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది చర్మాన్ని రిపేర్ చేస్తుంది మరియు చాలా సమస్యలను సులభంగా నయం చేస్తుంది. దీన్ని ఉపయోగించడానికి, ముఖం మీద కొన్ని చుక్కల ఆలివ్ నూనెను తీసుకొని తేలికపాటి చేతులతో మసాజ్ చేయండి. ఇలా ప్రతి రాత్రి చేయడం వల్ల చర్మం మెరిసిపోయి ముడతల సమస్య సులభంగా తొలగిపోతుంది.

# జుట్టుకు రంగు వేస్తున్నారా.. ఇంట్లోనే మీకు నచ్చిన కలర్ రెడీ చేసుకోవచ్చు



మీరు కూడా మీ జుట్టుకు వివిధ రంగులు వేయాలనుకుంటున్నారా.. అప్పుడు మీరు ఇంట్లోనే జుట్టు రంగును ఎలా తయారు చేసుకోవచ్చు. తాత్కాలిక జుట్టు రంగును ఎలా పొందవచ్చో మేము మీకు తెలియజేస్తాం.

ఈ రోజుల్లో బుర్గండి హెయిర్ కలర్, బ్రౌన్ లేదా బ్లండ్ హెయిర్ కలర్ అనే ట్రెండ్ ఎక్కువగా ఉంది, అయితే పార్లర్‌కి కలర్ చేయడానికి వెళ్లడం చాలా ఖరీదైనది. దీని వల్ల మీ జుట్టు పాడవుతుంది. కాబట్టి మన జుట్టుకు సహజంగా రంగు వేయడానికి ఏదైనా మార్గం ఉందా? అవును, వాస్తవానికి వారు. ఇప్పుడు మీరు ఇంట్లో ఉంచిన కొన్ని వస్తువులను ఉపయోగించడం ద్వారా మాత్రమే మీ జుట్టును బుర్గండి నుండి బ్రౌన్ కలర్ వరకు రంగు వేయవచ్చు. హెయిర్ కలర్ చేయడానికి 6 మార్గాలు చెప్పండి.

**కాఫీ:** కాఫీ మీ జుట్టుకు సహజమైన గోధుమ రంగును ఇస్తుంది. దాని రంగును తయారు చేయడానికి, కొన్ని నీటిలో 2-3 స్పూన్ల కాఫీని మరిగించండి. చల్లారగానే జుట్టుకు పట్టించి గంటసేపు అలాగే ఉంచి కడిగేయాలి.

**బీట్రూట్ రసం:** దీన్ని చేయడానికి, కొన్ని బీట్‌రూట్‌లను ఉడికించి, రసాన్ని చల్లబరచండి. దీన్ని మీ జుట్టుకు పట్టించి గంటపాటు అలాగే ఉంచాలి. దానిని నీటితో కడగాలి. దుంప రసం మీ జుట్టుకు ఎరుపు లేదా బుర్గండి రంగును ఇస్తుంది.

**గోరింట:** గోరింట ఆకులు లేదా దాని పొడిని వేడి నీళ్లలో కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని మీ జుట్టుకు పట్టించి కొన్ని గంటలపాటు అలాగే ఉంచాలి. దానిని నీటితో కడగాలి. హెన్నా మీ జుట్టుకు నారింజ లేదా గోధుమ రంగును ఇస్తుంది.

**చమోమిలే:** చమోమిలే టీతో హెయిర్ కలర్ చేయడానికి, కొంచెం నీటిలో బాగా మరిగించి చల్లారనివ్వాలి. తర్వాత మీ జుట్టుకు అప్లై చేసి గంటపాటు అలాగే ఉంచాలి. దానిని నీటితో కడగాలి. చమోమిలే మీ జుట్టుకు అందగత్తె రంగును ఇస్తుంది.

**నలుపు వాల్నట్:** నలుపు వాల్‌నట్ షెల్స్ మీ జుట్టుకు ముదురు గోధుమ రంగును అందిస్తాయి. దీని రంగు రావాలంటే గ్రైండ్ చేసి నీళ్లలో మరిగించాలి. చల్లారిన తర్వాత జుట్టుకు పట్టించాలి.

**క్యారెట్ రసం:** క్యారెట్ రసం మీ జుట్టుకు చాలా సున్నితమైనది. నారింజ రంగు ఇవ్వవచ్చు. దీన్ని చేయడానికి, కొన్ని క్యారెట్లను ఉడకబెట్టండి. రసం చల్లబరచండి. దీన్ని బ్రష్ సహాయంతో జుట్టుకు పట్టించి గంట తర్వాత నీళ్లతో కడిగేయాలి.

# ప్రెగ్నెన్సీలో కాకరకాయ తినొచ్చా..?



గర్భధారణ సమయంలో కాకర కాయ తింటున్నారా అయితే ఇది మీరు చదవి తీరాల్సిందే.. గర్భధారణ సమయంలో ఏది తినాలి, ఏది తినకూడదు అనే దాని గురించి ప్రతి ఒక్కరికి వారి స్వంత అభిప్రాయాలు. పద్ధతులు ఉంటాయి. కాకర కాయ వినియోగంపై ఇలాంటి అనేక సందేహాలు, ప్రశ్నలు ఉన్నాయి. ప్రెగ్నెన్సీ సమయంలో కాకర కాయ తినడం సురక్షితం కాదని చాలా మంది నమ్ముతారు.

అయితే కొందరు మాత్రం పచ్చిమిర్చి తీసుకోవడం ఆరోగ్యకరమని భావిస్తారు. కాకర కాయ ఒక మధ్య తరహా కూరగాయలు, ఇది చేదు రుచిని కలిగి ఉంటుంది. ఇది అనేక పోషకాలు , ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది , ఆ ం ో గ ్ య క ్ ం ్ ఎ ౖ ౖ న ది గా పరిగణించబడుతుంది. సాధారణంగా సురక్షితమైనదిగా భావించే అనేక కూరగాయలు గర్భధారణ సమయంలో ప్రమాదాన్ని కలిగిస్తాయి. కాకర కాయ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నా, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం.

**తక్కువ పరిమాణంలో తినండి:** కాకర అనేక వ్యాధులకు ఉపయోగపడే ఒక ఆరోగ్యకరమైన కూరగాయ. అయితే గర్భధారణ సమయంలో కాకరకాయ తీసుకోవడం సురక్షితం కాదు. అలర్జీ లేదా సెన్సిటివిటీ ఉన్న మహిళలు దీనిని తినకూడదు. సాధారణ గర్భధారణలో కాకర కాయను కొద్దిగా తీసుకోవచ్చు. అది కూడా వైద్యుల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.

**విషపూరిత రసాయనాలు:** కాకరకాయలో రెసిన్, క్వినైన్, గ్లైకోసైడ్ భాగాలు ఉంటాయి. ఇవి శరీరంలో విషాన్ని పెంచే కొన్ని పదార్థాలు. ఇది కడుపు నొప్పి, వాంతులు, ఎరుపు దద్దుర్లు కలిగిస్తుంది.

**కడుపు సమస్యలు:** కాకరకాయను ఎక్కువగా తీసుకోవడం వల్ల విరేచనాలు, కడుపులో తిమ్మిర్లు మరియు విరేచనాలు వంటి కడుపు సమస్యలు వస్తాయి.

**సెన్సివిటీ:** కాకర విత్తనాలలో విషపదార్థం ఉంటుంది, ఇది ఫెవిజం వంటి సెన్సిటివిటీని కలిగిస్తుంది.

**ప్రీ-టర్మ్ లేబర్:** కాకర కాయ గర్భాశయానికి సంబంధించిన సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ప్రీ-టర్మ్ లేబర్ సమస్యకు కారణం కావచ్చు.

ప్రెగ్నెన్సీ సమయంలో కాకరకాయను తక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు, అయితే దీనికి అలెర్జీ ఉన్న మహిళలు చేదుకు దూరంగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మాత్రమే దీన్ని తినండి.

**ప్రెగ్నేస్సీలో కాకర కాయ ప్రయోజనాలు:**

**అధిక ఫోలేట్ కంటెంట్ :** గర్భిణీ స్త్రీకి ఫోలేట్ చాలా ముఖ్యం. ఈ మినరల్ ట్యూబ్ లోపాల నుండి శిశువును రక్షించడంలో సహాయపడుతుంది.

**అధిక ఫైబర్ కంటెంట్:** ఈ కూరగాయలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల కోరిక తగ్గుతుంది. గర్భధారణ సమయంలో కూడా స్లిమ్‌గా ఉండటానికి సహాయపడుతుంది.

# అతి నిద్ర వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలివే



మానవ శరీరానికి ఆహారం ఎంత అవసరమో విశ్రాంతి, నిద్ర కూడా అంతే అవసరం. ముఖ్యంగా నిద్ర మన ఆరోగ్యాన్ని ఎన్నో రకాలుగా ప్రభావితం చేస్తుంది. మారిన జీవన శైలి, తనపై ఉన్న ఉద్యోగ బాధ్యతల కారణంగా మనిషి సరిగా నిద్రించలేకపోతున్నాడు. అలా సరిగా నిద్రపోకపోతే నిద్రలేమితో పాటు ఇతర ఆరోగ్య సమస్యల బారిన పడతామని మనకు తెలిసిందే. అయితే తక్కువగా నిద్రపోవడమే కాదు, ఎక్కువగా లేదా అతిగా నిద్రించడం కూడా ఆరోగ్యానికి హానికరమేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవును, రోజుకి 7 నుంచి 9 గంటల కంటే ఎక్కువగా నిద్రించేవారిని అనేక రకాల రుగ్మతలు వెంటాడతాయని వారు హెచ్చరిస్తున్నారు. అందువల్ల వీకెండ్స్‌లో అతిగా నిద్రించకుండా విశ్రాంతి కోసం గంట కంటే తక్కువ సమయం నిద్రించేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

**అతి నిద్ర వల్ల కలి గే ఆరోగ్య సమస్యలు**

**వెన్నునొప్పి:** మనిషి తన రోజులో సగటుగా 8 గంటలు నిద్రించాలి. అయితే అంతకుమించి ఎక్కువ సమయంల నిద్రించడం వల్ల వెన్నునొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బెడ్‌పై ఎక్కువసేపు విశ్రాంతి తీసుకోవడం వల్ల కండరాలు అలసటకు గురవుతాయి. ఇంకా స్లీపింగ్ పొజిషన్ సరిగ్గా లేకపోవడం వల్ల కూడా కండరాలు నొప్పి మరింత తీవ్రంగా మారుతుంది. ఈ కారణాలతో మీరు వెన్నునొప్పి బారిన పడే ప్రమాదం ఉంది.

**డిప్రెషన్:** సాధరణంగా నిద్రలేమి సమస్య వల్ల డిప్రెషన్ ఎక్కువగా వస్తుంటుంది. అయితే అతి నిద్ర వల్ల కూడా డిప్రెషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. దాదాపు 15% మందిలో అధిక నిద్ర వల్ల డిప్రెషన్ వస్తున్నట్లు ఇటీవల జరిగిన పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది.

నాడీ వ్యవస్థపై, మెదడు ప్రభావం: అతినిద్ర దీర్ఘకాలిక నాడీ వ్యవస్థ రుగ్మతకు కారణమవుతుంది. ఎక్కువ సమయం నిద్ర అంటే రాత్రి నిద్రతో పాటు తెల్లవారిన తర్వాత కూడా నిద్ర కొనసాగుతూనే ఉంటుంది. అయితే మన శరీరానికి నిర్దిష్ట సమయంలో నిద్రించే, విశ్రాంతి తీసుకునే అలవాటు ఉంటుంది. కానీ ఇలా సమయం కానీ సమయంలో నిద్రపోవడం వల్ల అది మన మెదడుపై ప్రభావం చూపి, నాడీ వ్యవస్థను కూడా ప్రభావితమయ్యేలా చేస్తుంది.

తలనొప్పి: ఎక్కువ నిద్రపోవడం వల్ల తలనొప్పి వస్తుంది. ఎందుకంటే అతి నిద్ర సెరోటోనిన్ స్థాయిలను తగ్గిస్తుంది. మానసిక స్థితి, నిద్ర నియంత్రణకు ఉపయోగపడే సెరోటోనిన్ స్థాయిలను అతి నిద్ర తగ్గిస్తుంది. సెరోటోనిన్ స్థాయిలు బ్యాలెన్స్ కోల్పోయినప్పుడు మైగ్రేన్లు లేదా తలనొప్పి రావచ్చు.


ఇంకా అతినిద్రతో డయాబెటీస్, గుండెనొప్పి, గుండెలో దడగా ఉండడం వంటివి ఎదురవుతాయి. ఒబెసిటీకి కూడా ఇది కారణం కాగలదు. అంతేకాక అతిగా నిద్రించడం వల్ల కొన్ని సందర్భాలలో మరణం సంభవించే అవకాశం కూడా ఉందని వెల్లడించాయి.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కే.వి మురళీకృష్ణ ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎస్పీని ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు మద్దాల రాంబాబు, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ స్వామి, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సెక్రెటరీ కిషోర్,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఆళ్ల వెంకట అప్పారావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొయిలాడ శేఖర్, వీడివి కొండలరావు, కాంద్రేగుల మోహన్ బాబు, ఎం శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ కు ఆశీర్వచనాలు అందజేశారు. వైసిపి నేత దాడి జయవీర్ ఎస్పీ మురళీకృష్ణను శాలువాతో సత్కరించి, నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. ETCECONIVSKP 2023015, తేదీ. 06.04.2023

**పని పేరు:** ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ యొక్క KK లైను నందు మనబార్ (MVF)- జరాటి (JRT) స్టేషన్ల మధ్యన పి.వే లింకింగ్ పనులు నిర్వర్తించుట మరియు ట్రాక్ కంకర సప్లయి చేయుట.

**సుమారు పని విలువ:** ₹ 652.47 లక్షలు, బయానా: ₹4,76,200/-, పని పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 28.04.2023న 1200 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. ఈ టెండరునకు ఏదైనా మార్పులు/సవరణ జారీ చేయబడినదేమో తెలుసు కొనుటకు టెండరు ముగింపు తేదీకి పదిహేను రోజులు ముందు వైబ్‌సైట్ మరొకసారి చూడవలసినదిగా టెండరుదారులను కోరుచున్నాము.

టెండరుదారులు యొక్క అన్ని సూచనలను టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు జతపరచిన టెండరు డాక్యుమెంట్లు యొక్క చాప్టర్-2 టెండరు ఫారం (రెండవ షీటు) పట్టిక-I పేరా 3.1 (అదనపు చెక్ లిస్టు) చెక్ లిస్టులుతోపాటే అన్ని సూచనలు సమ్మతించినట్లు నిర్ధారించాలి. పట్టిక-B సక్రమంగా పరిశీలించి మరియు చార్టర్డ్ అకౌంటెంట్ సంతకం చేసినది దాఖలు చేయాలి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Con), భువనేశ్వర్

PR-08/CG/23-24


# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడు లు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

వి.మాడుగుల మండలం, జమ్మాదేవిపేట గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై ఎస్సై దామోదర నాయుడు సిబ్బందితో దాడి చేసి, 7గురిని అరెస్టు చేసి, 38,000 రూపాయల నగదు, 2 పందెంకోళ్లను స్వాధ్యం చేసుకున్న వి.మాడుగుల పోలీసులు.సెబ్ అధికారులు దాడి చేసి, 3 కేసులు నమోదు చేసి, 4గురిని అదుపులోకి తీసుకొని, 7 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు.


ప్రచార వాహనం ద్వారా దేవరాపల్లి మండలం, తెనుగు పూడి, కలిగట్ల మరియు తిమిరం గ్రామల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళా చట్టాలు, పోక్సో మరియు దిశా యాప్ గూర్చి వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్న జిల్లా పోలీసులు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 27 మంది పై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది పై కేసులు నమోదు చేశారు.

ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 81 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై లి874లి కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా 2,37,010 రూపాయిలను విధించారు.

ప్రజలకు దిశా ?? యాప్ పట్ల అవగాహన కల్పించి, 8 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,10,092 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,720 మందితో రిజిస్ట్రేషన్ చేయించారుజిల్లా పోలీసులు బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద గస్తీ నిర్వహిస్తూ, చోరీలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబా ల తనిఖీలు నిర్వహిస్తున్నారు.గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి, నేరాలు నివారించేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించడం మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారు.

# ప్రజలను నట్టేట ముంచుతున్న జగన్ రెడ్డి : కొణతాల వెంకటరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో ఉన్న ముఖ్య మంత్రులు అందరికన్నా అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా రికార్డ్ సాధించిన జగన్ రెడ్డి తనకు అంగ బలం, అర్థ బలం, మీడియా బలం, లేవని పేదల కోసమే పెత్తందారులతో పోరాటం చేస్తున్నానని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వివిధ సభల్లో మాట్లాడ్డం చూస్తుంటే నవరసాలు వలికి స్తూ ప్రజలను నమ్మించడానికి నానా అవస్థలో పడుతూన్నాడని తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఘాటుగా విరుచుకుపడ్డారు. నాకు మీలాగా ఈనాడు లేకపోవచ్చు, కానీ సాక్షి ఉంది, మీలాగా ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ లేకపోవచ్చు, కానీ ఎన్టీవీ ఉంది, నీలాగా టీవీ 5 లేకపోతే, కానీ నాకు టీవీ9 ఉంది, అలాగే 10 టీవీ ఉంది, నీకు దత్త పుత్రుడు ఉన్నాడో లేదో నాకు తెలియదు, నాకు మాత్రం మోడీ, కెసిఆర్ ఉన్నారు. వీళ్ళతో పాటు నీ కంటే ఆదనంగా ఐ డ్రీం, సుమన్ టీవీ, గ్రేట్ ఆంధ్ర, ఆల్ ఇంగ్లీష్ న్యూస్ పేపర్స్ తో పాటు విశ్లేషకులు తెలకలపల్లి రవి, ఉండవల్లి సాయి, వేల కొద్ది పేటీఎం బ్యాచిలు, ఇంకా వైయస్సార్పీపి సోషల్ మీడియా ఎలా ఉంది, ఇన్ని పెట్టుకొని ప్రజాధనంతో వీరందరిని పోషిస్తూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, రామోజీరావు, రాధాకృష్ణ ఈ దుష్ట చతుష్టయాయంను ఎదుర్కో లేకపోతున్నానని ప్రజల ముందు బహిరంగ సభల్లో ఏడుస్తున్నా జగన్ రెడ్డి మాయలు, కుట్రలు, కుతంత్రాలు ఈ కపట నాటక సూత్రధారి మాయల మరాఠీ మాటలను ఇప్పుడు ఇప్పుడే అర్థం చేసుకుంటున్నారని తనను ఎదిరించి వారి పై సిఐడిని ఉపయోగించుకుని అక్రమ కేసుల బనాయిస్తూ మార్గదర్శిలాంటి సంస్థను నాశనం చేయడానికి అనేక కుట్రలు చేస్తున్న మార్గదర్శి చందాదారులు సంస్థ పై నమ్మకంతో సిఐడి బెదిరింపులకు లోనుకాకుండా నిజాయితీగా సంస్థ పై నమ్మకం చూపిస్తున్నారని వెంకటరావు అన్నారు. జగన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రజల సొమ్మును ఏ విధంగా దోచుకోవచ్చు, పబ్లిసిటీ ఏ విధంగా చేసుకోవచ్చు, ప్రతిపక్షాలను ఎలా అణిచివేయాలో నేర్చుకోవచ్చు, ప్రభుత్వ భూములను ఎలా తాకట్టు పెట్టొచ్చు, అప్పులు ఏ విధంగా చేయొచ్చు, డబ్బుని ఎలా సంపాదించొచ్చు అన్ని రకాల విద్యలను జగన్ రెడ్డి ద్వారా నేర్చుకోవచ్చని వెంకటరావు ఎద్దేవా చేశారు. అధికారం ఉంటే జనాన్ని ముంచే జగనామిక్స్ అమలు చేయొచ్చని శాసనసభలో జగన్ రెడ్డి ప్రస్తావించారని, అవి మీకు అర్థం కావని వ్యాఖ్యానించారని, ప్రజల సొమ్ము ప్రజలకే పంచిపెడుతూ సొంత లాభాలను ఇబ్బడి ముబ్బడిగా పెంచుకోవడమే జగన్ అనుసరిస్తున్న ఆర్థిక విధానమని వెంకటరావు అన్నారు. ఇక తాను ఏమి చెప్పినా జనం నమ్ముతారన్నది ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విశ్వాసం. ఈ కారణంగానే రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేసి జగనన్నే భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ రంగులతో ఉన్న సంచులు తగిలించుకొని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించుకునే పనిలో ఉన్నారని, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు గురించి కనీసం ఆలోచించడం లేదని, నిర్మాణరంగం కుదిలైందని, ఇసుక వ్యాపారం లోకి దిగిన వారు అందిన కాడికి దోచుకుంటున్నారని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు తన పాలనను వెక్కిరిస్తున్నప్పటికీ ప్రతిరోజు వచ్చే కలెక్షన్లను లెక్కపెట్టుకుంటూ మురిసిపోవడం జగన్ కే చెల్లుతుందని వెంకటరావు ఘాటుగా విమర్శించారు.

# ప్రసిద్ధి రచయిత గొల్లపూడి మారుతీరావు జయంతి (ఏప్రిల్ 14)



గొల్లపూడి మారుతీరావు రచయిత, నటుడు, సంపాదకుడు, వ్యాఖ్యాత, విలేఖరి. తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేశాడు. తెలుగు సినిమా రంగంలో మాటల రచయితగాను నటుడిగానూ సుపరిచితుడు. సినిమాల్లోకి రాకముందు నాటకాలు, కథలు, నవలలు రాశారు . రేడియో ప్రయోక్తగానూ, అసిస్టెంట్ స్టేషను డైరెక్టరుగానూ, ఆంధ్రప్రభ (దినపత్రిక) ఉపసంపాదకుడిగానూ పనిచేశారు . సినిమా రంగంలో ఆయన మొట్ట మొదటి రచన డాక్టర్ చక్రవర్తికి ఉత్తమ రచయితగా నంది అవార్డుతో బాటు మరో మూడు నందులు అందుకున్నాడు. తెలుగు సాహిత్యంపై ఆయన వ్రాసిన పరిశోధనాత్మక రచనలు, నాటకాలు ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా ఉపయోగపడుతున్నాయి.

గొల్లపూడి మారుతీ రావు 1939 ఏప్రిల్ 14 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (పూర్వపు మద్రాసు ప్రావిన్సు ), విజయనగరంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు అన్నపూర్ణ, సుబ్బారావు. వారు జీవితాంతం విశాఖపట్టణం లోనే నివాసమున్నారు. సి.బి.ఎం. ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్ కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయము లలో మారుతీరావు విద్యాభ్యాసం సాగింది. ఆయన మ్యాథమేటికల్ భౌతిక శాస్త్రములో బి.యస్సీ (ఆనర్స్) చేశాడు. ఈయన అన్నపూర్ణ, సుబ్బారావుకి అయిదో కొడుకు. మారుతీరావు 1959లో ఆంధ్రప్రభ దినపత్రిక ఉపసంచాలకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. 1960 జనవరి 13వ తేదీ చిత్తూరులో పత్రిక యొక్క మరో ఎడిషన్ ప్రారంభించినపుడు, అక్కడ సంపాదక వర్గంలో పనిచేశాడు. తరువాత రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్ గా ఎంపికై, హైదరాబాదుకు మారాడు. ఆకాశవాణి విజయవాడలో కూడా పనిచేశాడు. కార్యక్రమ నిర్వాహకునిగా పదోన్నతి పొంది, సంబల్‌పూర్ వెళ్లాడు. ఆ తరువాత చెన్నై, కడప కేంద్రాలలో కార్యక్రమ నిర్వాహకునిగా బాధ్యతలు నిర్వర్తించాడు. 1981లో ఆకాశవాణి కడప కేంద్రం ఉప డైరెక్టరుగా పదోన్నతి పొందాడు. మొత్తం ఇరవై సంవత్సరాలు పనిచేసి, అసిస్టెంట్ స్టేషను డైరెక్టర్ హోదాలో పదవీ విరమణ చేశాడు. తరువాత ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య సినిమాతో నటుడిగా సినిమారంగ ప్రవేశం చేశాడు.

మారుతీరావు రాసిన తొలి కథ ఆశాజీవి. ప్రొద్దుటూరు నుండి వెలువడే స్థానిక పత్రిక రేనాడు లో 1954, డిసెంబరు 9న వెలువడింది. చిన్న వయసులోనే రాఘవ కళా నికేతన్ పేరున ఆయనొక నాటక బృందాన్ని నడిపేవాడు. ఆడది (పినిశెట్టి), కుక్కపిల్ల దొరికింది, స్వయంవరం (రావి కొండల రావు), రిహార్సల్స్ (సోమంచి యజ్ఞన్న శాస్త్రి), వాపస్ (డి.వి.నరసరాజు), మహానుభావులు (గోగోల్ రాసిన An ఆధారంగా సోమంచి యజ్ఞన్న శాస్త్రి చేసిన రచన) నాటకాలకు నిర్మాణం, దర్శకత్వం వహించడంతోపాటు, ప్రధాన పాత్రధారిగా నటించాడు. కళ్ళు నాటిక రాశాడు.

విద్యార్థి దశలో ఉండగానే శ్రీవాత్సవ రచించగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె.వి.గోపాలస్వామి దర్శకత్వం వహించిన స్నానాలగది నాటకంలోనూ, భమిడిపాటి రాధాకృష్ణ రచించిన మనస్తత్వాలు నాటకంలోనూ నటించాడు. మనస్తత్వాలు నాటకాన్ని ఐదవ అంతర విశ్వవిద్యాలయ యువజనోత్సవాలలో భాగంగా కొత్త ఢిల్లీలోని తల్కాతోరా ఉద్యానవనంలో ప్రదర్శించాడు. ఆయన రచన అనంతం, ఉత్తమ రేడియో నాటకంగా అవార్డును తెచ్చిపెట్టింది. అప్పటి సమాచార, ప్రసార శాఖా మాత్యుడు డాక్టర్ బి.వి.కేశ్కర్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకొన్నాడు. మనస్తత్వాలు నాటకాన్ని ఆంధ్ర అసోసియేషన్, కొత్త ఢిల్లీ వారికోసం ప్రదర్శించాడు. ఆ అసోసియేషనుకు వి.వి.గిరి అధ్యక్షుడు. చైనా ఆక్రమణ పై తెలుగులో మొట్టమొదటి నాటకం రచించి, చిత్తూరు, మదనపల్లె, నగరి లలో ప్రదర్శించగా వచ్చిన సుమారు యాభై వేల రూపాయల నిధులను ప్రధానమంత్రి రక్షణ నిధికి ఇచ్చాడు.

చైనా విప్లవం పై తెలుగులో వచ్చిన మొట్టమొదటి నాటకం వందేమాతరం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ ప్రచురించింది. అప్పటి విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి పి.వి. నరసింహారావు దానికి ఉపోద్ఘాతం రాశాడు. 1959, డిసెంబరు 16న రాగరాగిణి అనే నాటకం అప్పటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎదుట ప్రదర్శించబడింది. పథర్ కే అన్సూ అనే పేరుతో హిందీలోకి కూడా అనువదించబడింది.

ఆయన రచనలను భారతదేశంలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా వాడుతున్నారు. తెలుగు నాటక రంగం మీద ఆయన వ్రాసిన వ్యాసాల పరంపరను ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పాఠ్యపుస్తకంగా నిర్ణయించారు. ఆయన రాసిన కళ్ళు నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులకు పాఠ్యపుస్తకం. ఆయన రచనల మీద పరిశోధన చేసి, ఎం.ఫిల్, డాక్టరేట్లు సాధించిన వారు కూడా ఉన్నారు. చాలా సెమినార్లలో మారుతీరావు కీలకోపన్యాసకునిగా వ్యవహరించాడు. తెలుగు సాహిత్యం మీద ఆయన వ్రాసిన రెండు పరిశోధన పత్రాలు ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం 11వ సంపుటిలో ప్రచురితమయ్యాయి.

మారుతీరావు వివాహం 1961 నవంబరు 11న, విద్యావంతులు సంగీతజ్ఞుల కుటుంబంలో పుట్టిన శివకామసుందరితో హనుమకొండలో జరిగింది. సి.నారాయణ రెడ్డి, కాళోజి నారాయణ రావు వంటి ప్రముఖులకు ఆమె తండ్రి ఉపాధ్యాయుడు. ప్రముఖ రచయిత, విమర్శకుడు డా. శ్రీపాద గోపాలకృష్ణ మూర్తి, మనోధర్మ సంగీతం బాణీ ప్రముఖుడు పద్మభూషణ్ శ్రీపాద పినాకపాణి ఆమెకు సమీప బంధువులు. మారుతీరావుకు ముగ్గురు మగసంతానం సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాస్. ఆయన కుటుంబంతో మద్రాసులో స్థిరపడ్డారు .

1992 ఆగస్టు 12న మారుతీరావు చిన్న కుమారుడు గొల్లపూడి శ్రీనివాస్, తన తొలి ప్రయత్నంగా ప్రేమ పుస్తకం అనే చిత్రానికి దర్శకత్వం వహిస్తూ చిత్రీకరణ సమయంలో జల ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించారు . మారుతీరావు, తన కుమారుని జ్ఞాపకంగా, గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు నెలకొల్పి, ప్రతి యేటా ఉత్తమ నూతన సినిమా దర్శకునికి రూ. 1.5 లక్షలు నగదు బహుమతి, ప్రముఖ చిత్రకారుడు దర్శకుడు బాపు రూపొందించిన బంగారపు జ్ఞాపికనూ ప్రధానం చేస్తున్నారు . సినిమాకు సంబంధించిన ఏదేని అంశంపై విశేష ఉపన్యాసం చేసిన ప్రముఖునికి గౌరవసూచకంగా రూ.15, 000 గొల్లపూడి శ్రీనివాస్ మెమోరియల్ లెక్చర్ పేరిట బహూకరిస్తారు.

వీరు 1963లో డాక్టర్ చక్రవర్తి చిత్రానికి స్క్రీన్ ప్లే రాశారు . మారుతీరావుకు అది మొదటి సినిమా. తొలి ప్రయత్నంలోనే ఉత్తమ కథారచనకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన నంది అవార్డు లభించింది. మారుతీరావు నటునిగా ప్రధానపాత్ర పోషించిన తొలి చిత్రం ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య ఘనవిజయం సాధించిన తరువాత వెనుదిరిగి చూడవలసిన అవసరం కలుగలేదు. 250 చిత్రాలకు పైనే, సహాయక నటుడిగా, హాస్య నటుడిగా వివిధ పాత్రలలో నటించారు . సంసారం ఒక చదరంగం, తరంగిణి, త్రిశూలం, అసెంబ్లీ రౌడీ, చిరునవ్వుల వరమిస్తావా, ముద్దుల ప్రియుడు, ఆలయశిఖరం (1983) ఇన్స్‌పెక్టర్ ప్రతాప్ (1988) ఆదిత్య 369, అల్లుడు దిద్దిన కాపురం (1991), గోల్‌మాల్ గోవిందం (1992), ఆయన నటించిన కొన్ని సినిమాలు.

మారుతీరావును ఒక్క భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో అనేక బిరుదులు, సన్మానాలు వరించాయి. ఉత్తమ కథా రచయితగా, స్క్రీన్ ప్లే రచయితగా, సంభాషణల రచయితగా, నటుడిగా ఐదు సందర్భాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నంది అవార్డును అందుకున్నాడు. అంతే కాకుండా నాటకాల్లో ఆయనకు పలు పురస్కారాలు లభించాయి. 1963 లో డాక్టర్ చక్రవర్తి సినిమాకి ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా, 1965 లో ఆత్మగౌరవం అనే సినిమాకి ఉత్తమ రచయితగా, 1989 లో కళ్ళు అనే రచన సినిమాగా వచ్చింది. దానికి ఉత్తమ రచయితగా, 1991 లో మాస్టారి కాపురం సినిమాకి గాను ఉత్తమ సంభాషణల రచయితగా, 2002లో రాజాలక్ష్మి ఫౌండేషన్ విశిష్ట పురస్కారం దక్కించుకున్నారు .

1975లో కళ్ళు అనే నాటకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురస్కారం అందుకున్నారు . ఈ నాటకాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ వారు ఆదాన్ ప్రదాన్ కార్యక్రమం కింద అన్ని భారతీయ భాషల్లోకి అనువదించారు. ఇదే నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు సాహిత్యం వారికి పాఠ్యపుస్తకంగా ప్రతిపాదించారు.

ఉత్తమ హాస్యరచనకు గాను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ వారి సర్వరాయ మెమోరియల్ బంగారు పతకం

2002 లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి పైడి లక్ష్మయ్య ధర్మనిధి పురస్కారం, 1985లో వంశీ ఆర్ట్ థియేటర్స్ నుంచి ఉత్తమ నాటక రచనకు గాను గురజాడ అప్పారావు మెమోరియల్ బంగారు పతకం, 1959 లో ఆకాశవాణి నిర్వహించిన, ఢిల్లీలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ రేడియో నాటక రచన పోటీల్లో ఉత్తమ రచనకు గాను బహుమతి. ప్రశ్న అనే నాటకానికి అఖిల భారత స్థాయిలో మహాత్మా గాంధీ సృజనాత్మక సాహిత్య పురస్కారం,

1984లో ఉత్తమ నాటక రచనకు గాను వంశీ బర్కిలీ పురస్కారం, 1983 లో తరంగిణి సినిమాలో ఉత్తమ హాస్యనటుడి పురస్కారం, 1985లో రామాయణంలో భాగవతం సినిమాకు అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్, డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ చేతుల మీదుగా ఉత్తమ సహాయనటుడి పురస్కారం, 1987లో సంసారం ఒక చదరంగం సినిమాలో ఉత్తమ క్యారక్టర్ ఆర్టిస్టుగా ఎంపికయ్యారు . 2015లో లోకనాయక్ ఫౌండేషన్ పురస్కారం అందుకున్నారు. ఇవే కాక 2009 లో గుంటూరుకు చెందిన సాహితీ సమాఖ్య, అలనాటి ప్రముఖ రచయిత కొండముది శ్రీరామచంద్రమూర్తి పేరు మీదుగా నెలకొల్పిన అవార్డును, మారుతీరావుకు ప్రదానం చేశారు. అదే సంవత్సరంలో పాలమూరుకు చెందిన బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ వారి నుంచి శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి పురస్కారాన్ని అందుకున్నాడు. 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే కళారత్న పురస్కారం పొందారు.

ఈటీవీ నిర్వహిస్తున్న ప్రతిధ్వని కార్యక్రమానికి మొదట్లో వ్యాఖ్యాతగా వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో ఆయన అన్ని రంగాలకు చెందిన ప్రముఖులను ఇంటర్వ్యూ చేశారు . ఈటీవీ నిర్వహించిన మనసున మనసై అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు . జెమిని టీవీ నిర్వహించిన ప్రజావేదిక, మాటీవీ నిర్వహించిన వేదిక, దూరదర్శన్, హైదరాబాద్ ప్రసారం చేసిన సినీ సౌరభాలు మొదలైనవి ఆయన నిర్వహించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమాలు. ఇంకా ఇంటింటి రామాయణం, గణపతి, ఎవరి గోల వారిదే, ప్రేమలు-పెళ్ళిళ్ళు, భార్యారూపవతీ శత్రుః, ఏది నిజం? అనే ధారావాహికల్లో నటించారు .

1994 లో బెంగుళూరుకు చెందిన మేలు కలయిక, 1996లో విజయనగరానికి చెందిన విజయ భావన, 2004 లో ప్రవాసాంధ్ర నవ్య కళా పరిషత్, ఖరగ్‌పూర్ వారి నుంచి సన్మానం, 2005లో విపంచి తెలుగు అసోసియేషన్, షార్జా వారి సన్మానం, 2005లో రసమయి, దుబాయ్ వారిచే సన్మానం అందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ నిర్వహించిన అనేక పోటీల్లో జ్యూరీ సభ్యుల్లో ఒకరిగా వ్యవహరించారు . జాతీయ చలనచిత్ర అభివృద్ధి మండలి స్క్రిప్ట్ పరిశీలన విభాగంలో పనిచేశారు . 1958లో జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించిన అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున మనస్తత్వాలు అనే నాటకాన్ని ప్రదర్శించారు . 1978లో మద్రాసులో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఆకాశవాణి తరపున సమీక్షకుడిగా వ్యవహరించారు . 1996 లో జరిగిన ఇండియన్ పనోరమాలో జ్యూరీ సభ్యుడిగా వ్యవహరించారు . 2000, డిసెంబరు 8 న జరిగిన ప్రపంచ తెలుగు సమావేశంలో కళలు, సంస్కృతి మీద సెమినార్ కు అధ్యక్షత వహించారు . 2007, జూన్ 2, 3 తేదీల్లో చెన్నైలో జరిగిన అఖిల భారత తెలుగు సమావేశంలో కవి సమ్మేళనానికి అధ్యక్షత వహించారు . 2007, సెప్టెంబరు 23 న కృష్ణా జిల్లాలో జరిగిన తెలుగు రచయితల సమావేశంలో కీలకోపన్యాసకుడుగా వ్యవహరించారు . వీరు 2019, డిసెంబరు 12న మరణించారు .

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# ఘనంగా సినీ దర్శకుడు ఆరిపాక ప్రభాకర్ కు ఆత్మీయ సత్కారం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో ప్రతిభ గల కళాకారులకు కొదవలేదని పలువురు వక్తలు అన్నారు.

విశాఖ జర్నలిజం రంగం నుంచి సినీ దర్శకుడిగా ఎదిగి కర్ణాటక రాష్ట్రంలో ఉత్తమ దర్శకుడిగా అవార్డు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. విశాఖ నగరానికి చెందిన సినీ దర్శకుడు ఆరిపాక ప్రభాకర్ తను తొలిసారిగా దర్శకత్వం వహించిన కన్నడ చిత్రానికి కర్ణాటకలో వరుసగా మూడు అవార్డులు సాధించిన సందర్భంగా విశాఖలోని డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఉదయం సనరా- చందు ఆర్ట్స్ మూవీస్ ఆధ్వర్యంలో ఆత్మీయ పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన వి.జె.ఎఫ్. అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఆరిపాక ప్రభాకర్ గతంలో విశాఖలో జర్నలిస్టుగా పనిచేయడమే కాకుండా న్యూస్ రీడర్ గా, రంగస్థల నటుడిగా, క్లాసికల్ డాన్స్, యాడ్ ఫిల్మ్ మేకర్ గా పని చేశారని చెప్పారు. అనంతరం హైదరాబాద్ కు షిఫ్టయి అక్కడ పలువురు దర్శకలు వద్ద దర్శక శాఖలో పని చేశారని తెలిపారు. అలా అంచలంచెలుగా ఎదుగుతూ సీతాయణ అనే కన్నడ చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు వహించారని అన్నారు. ఈ సినిమాను తెలుగు, తమిళ్ లలో కూడా రూపొందించారని పేర్కొన్నారు. మొదటగా కన్నడంలో రిలీజైన చిత్రానికి అక్కడ ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు.

ప్రముఖ కన్నడ సినీ మ్యాగజైన్ " చిత్ర సంతే" బెంగళూరులో నిర్వహించిన 10వ ఫిల్మ్ అవార్డ్స్ 2023 లో ఆరిపాక ప్రభాకర్ దర్శకత్వం వహించిన "సీతా యణ " అనే కన్నడ చిత్రానికి మూడు అవార్డులు గెలుచుకున్నారని అన్నారు.

బెస్ట్ ప్రామిసింగ్ డైరెక్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో పాటు బెస్ట్ డెబ్యూ హీరో, బెస్ట్ సింగర్ అవార్డులను గెలుచుకున్నారని వెల్లడించారు.

ఇందులో ఒక పాట పాడిన కన్నడ రత్న పునీత్ రాజ్ కుమార్ కు బెస్ట్ సింగర్ అవార్డు లభించిందన్నారు.

ఈ అవార్డును కూడా ప్రభాకర్ గారు ఆయన తరపున స్వీకరించారని చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విశాఖలో ఆయనకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ముఖ్య అతిథి కళింగ వైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, పార్వతీపురం మన్యం జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు ప్రభాకర్ మరిన్ని మంచి చిత్రాలు రూపొందించి, మరిన్ని అవార్డులు సాధించాలని చెప్పారు. సినీ దర్శకులు ఆరిపాక ప్రభాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సనరా- చందు ఆర్ట్స్ మూవీస్ ప్రతినిధులు సనరా వంశీ, గంట చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి తమ విలువైన ఆశీస్సులు అందించేందుకు వచ్చిన ప్రియమిత్రులు, పాత్రికేయులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఇలా అందరితో కలిసి ఉండటం చూస్తుంటే తాను ఇక్కడ 90వ దశకములో జర్నలిస్టుగా పనిచేస్తున్న రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పారు. తను జర్నలిస్ట్ గా పని చేసినందుకు ఎంతో గర్వపడుతున్నానని తెలిపారు. తాను హైదరాబాదు వెళ్లినప్పటికీ అక్కడ సినిమాలు చేస్తున్నప్పటికీకూడా వైశాఖి డాట్ కామ్ పేరిట వెబ్ న్యూస్ చానల్ ప్రారంభించి వార్త కథనాల రాస్తున్నట్లు వెల్లడించారు. తను దర్శకత్వం చేసిన సీతాయణం సినిమాలో ఇక్కడ వారికి అవకాశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే విశాఖలో పలు అందమైన ప్రాంతాలలో షూటింగ్ కూడా చేయడం జరిగిందని చెప్పారు.

సీతాయణం మూవీ తెలుగు, తమిళ్ వెర్షన్ లు ఓటిటి లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఒక మంచి సినిమాతో దర్శకుడిగా మీ ముందుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అందవరపు కోటేశ్వరరావును విశిష్ట సేవా పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు నాగరాజ్ పట్నాయక్, సీనియర్ జర్నలిస్టులు ఎన్. నాగేశ్వరరావు, బిఎస్ చంద్రశేఖర్, డేవిడ్ రాజు,ఎమ్మెస్సార్ ప్రసాద్, గొండు అచ్యుతరావు, సీనియర్ నటులు, కళాపోషకులు బాదంగీర్ సాయి, గాయకుడు గడసాపు శ్రీను, రచయిత పట్నాన శ్రీరామచంద్రమూర్తిలను అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

# వృద్ధాశ్రమానికి నెల రేషన్ వితరణ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): నిడిగట్టు రామయోగి అగ్రహారం లోని సద్గురు ఉచిత వృద్ధాశ్రమానికి కీ.శే. రొంగలి సత్యనారాయణ, సూరమ్మ మెమోరియల్ సంస్థ అధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి నిర్మాణ సంస్థ అధినేత రొంగలి రవి, గౌరీ వరలక్ష్మి దంపతులు తమ కుమారుడు ఆర్యన్ పుట్టినరోజు సందర్భంగా ఒక నెలకి సరిపడా రూ. 50వేలు విలువైన 360 కిలోల బియ్యం, ఇతర సామాగ్రిని గురువారం ఉచితంగా అందించారు.

ఈ సందర్భంగా ఆశ్రమములో ఆశ్రయం పొందుతున్న వారందరికీ మూడు పూటలా అన్నదానం కూడా చేశారు. వారికి పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. పేదలకు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తరచూ పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, యోగా సంఘం జిల్లా అధ్యక్షులు కోన అప్పల రాజు గారు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో జరిగే సమీక్షాసమావేశానికి హాజరైన టిడ్కో చైర్మన్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి .వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశమునకు టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ నేడు మునిసిపల్ శాఖా మాత్యులు ఆదిమూలపు సురేష్ మునిసిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ ఐ ఏ ఎస్ తో కలిసి సమావేశంనకు హాజరు సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమములో భాగముగా పి.యం.ఏ.వై - వై.ఎస్.ఆర్ జగనన్న నగర్ జిం3 గృహ నిర్మాణం పథకం లో భాగముగా రాష్ట్రములో వివిధ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు నగర పంచాయతీ లలో సుమారుగా 2 లక్షలు 62 వేల 500 గృహాలకు సంబంధించి అమలు జరుతున్న తీరును అదే విధముగా నేటివరకు సుమారుగా 45 వేలు గృహ ప్రవేశాలు జరిగినటువంటి ప్రాంతాలు మరియు విధానమును, రాబోయే జూన్, జూలై,ఆగస్ట్ -2023 నాటికి మరొక లక్ష వరకు గృహ ప్రవేశాలు ప్రారంభోత్సవం చేసేందుకు సిద్ధముగా ఉన్నటువంటి ప్రాంతాలు మరియు గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తము ఖర్చు చేయబోతున్నటు వంటి ఆర్థికమొత్తము, ప్రాంతాల వారీగా చేపట్టిన పనులు గురుంచి సంభందిత అధికారులతో కలిసి ముఖ్యమంత్రి కి నివేదిక రూపంలో వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి ఛైర్మెన్ అధికారుల ద్వారా నేటివరకు జరిగినటువంటి టిడ్కో గృహ ప్రవేశాలు తీరును తెలుసుకున్న తరువాత సంతృప్తిని వ్యక్తం చెయ్యడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్లలో ఏటువంటి జాప్యం జరగకుండా చూడాలని,నాణ్యత మరియు మౌలిక సదుపాయాల కల్పన విషయములో ఏటువంటి రాజీపడకుండా పని చురుగ్గా జరిగే విధముగా చూడాలని ఆదేశించడం జరిగింది.

రాబోయే జూన్ 2023 నాటికి పూర్తి స్థాయిలో అన్ని ప్రాంతాలలో సకల సదుపాయాలతో గృహాల అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా లక్ష్యాలను పూర్తి స్థాయిలో అధిగమించేలా సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని నిర్మాణ పనులలో పురోగతి సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చెయ్యడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో టిడ్కో రాష్ట్ర కార్యాల యపు ఇంజనీర్స్ ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది.

# 59 వ వార్డులో 15.00 లక్షలు రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన ఆడారి ఆనంద్ కుమార్



గాజువాక, (విశాఖ సమాచారమ్): 59 వ వార్డు పరిధిలో గల హనుమాన్ నగర్ లో ఉదయం 7.00 గంటలకు జి.వి. ఎం.సి వారి సాధారణ నిధులతో 14.85 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సి.సి రోడ్లు మరియు కాలవలు ప్రారంభోత్సవాలు కార్యక్రమాలు చేయడం జరిగింది

తదన అనంతరం హిమాచల్ నగర్ 1086329 సచివాలయ పరిధిలో 66 రోజు గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని, సుమారు 100 గడపలను సందర్శించి వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తూ, మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు సూచనలు చేశారు. అవినీతి లేకుండా, పార్టీలు,వర్గాలు, ఇటువంటి వైశామ్యాలు లేకుండా అర్హత ఉన్న ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అలాంటి జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి 2024 ఎన్నికల్లో మరల ఆశీర్వదించాలని కోరుకున్నారు

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, వార్డు ఇంఛార్జి రేవల్లు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ కృష్ణ (ఆల్ఫా) సీనియర్ నాయకులు అంగా రాంప్రసాద్, సోషల్ మీడియా కో కన్వీనర్లు స్పందన బాబురావు, టి సంపత్ కుమార్, హనుమాన్ నగర్ టెంపుల్ ధర్మకర్త రొంగల ప్రసాద్ స్థానిక నాయకులు గాలి సన్యాసిరావు, భూపతిరాజు పెద్దిరాజు, ఖాన్, ఎడ్ల సత్యనారాయణ, బుల్లబ్బాయి ఎం.ఎస్.వి.గిరి, కోరాడ శ్రీను, రాజశేఖర్,అప్పలరాజు,రాజు, అమరావతి, కాకి గౌరీ స్థానిక ప్రజలు మహిళలు వాలంటీర్లు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని హాజరై జయప్రదం చేయడం జరిగింది

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ఆముదాలవలస, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు పలు సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వారు, స్పీకర్ కు అందజేశారు.పారిశుధ్య కార్మికులు బాధ్యతాయుతంగా పని చేసి100 శాతం స్వచ్ఛతను సాధించాలని కోరారు.మున్సిపాలిటీల్లో పని చేసే పారిశుధ్య కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్సు కు సంబంధించి రూ.6 వేలు చెల్లింపులు జరిగేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు.మున్సిపల్ కార్మికుల రూ.15 వేల వేతనానికి అదనంగా 6 వేలు ఓ హెచ్ ఏ ను ప్రభుత్వం చెల్లించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ మొత్తం కలిపి పారిశుధ్య కార్మికుల వేతనాలు రూ.21 వేలకు పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య భృతిని చెల్లించిన ఘనత వైసీపీ సర్కార్ కే దక్కిందన్నారు. మూడవ పార్టీగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చి, న్యాయమైన వేతనాలు మున్సిపల్ కార్మికులకు దక్కేలా చొరవ చూపిన ఘనత సీఎం కే దక్కిందన్నారు. సీఎం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సామాజిక హోదా కల్పించినట్లు అయిందన్నారు. ఉద్యోగులకు స్నేహపూర్వక హస్తం అందించే ప్రభుత్వం వైసీపీ సర్కార్ దే అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. చాలీచాలని వేతనాలు అందుకుంటున్న తరుణాన, తమ కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకు వైట్ రేషన్ కార్డు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. క్రింది స్థాయి వర్గాలకు అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు,తమకు వర్తింపచేసేలా సీఎంతో ప్రాతినిధ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అమదాలవలస ను పరిశుభ్ర అమదాలవలసగా చూడాలని తద్వారా ఆరోగ్యవంతమైన ఆమదాలవలస కు కారకులు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్,వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, బోర చిన్నమనాయుడు, దుంపల శ్యామలరావు, జె కే వెంకబాబు, కుసుమంచి శ్యాం ప్రసాద్, పొన్నాడ చిన్నారావు, పొడుగు శ్రీను, సాదు చిరంజీవి, సంపతి రావు రామారావు, సిల్లామల్లి, పొదిలాపు తిరుపతి, కొప్పిలి సత్యనారాయణ, సనపల రాజు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488